


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 339 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 13 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :339 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 13 AUGUST 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా
# అమరావతి నిర్మాణం జరగాలి

- అమరావతి నిర్మాణంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అధికారులకు దిశానిర్దేశం చేసిన చంద్రబాబు
- గత ప్రభుత్వంలో ఇసుకనూ ఎత్తుకెళ్లారని సీఎంకు కాంట్రాక్టర్ల ఫిర్యాదు
- రైతుల ప్లాట్ల బదిలీ సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామన్న మంత్రి నారాయణ



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్ట్ లు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యా యని అధికారులు సీఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సీఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు.

**రైతులకు ఇబ్బంది లేని రీతిలో ప్లాట్ల బదిలీ**

రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం

వివరాలు 2లో..

## ఏపీలో 31 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం..

- ఆంధ్రప్రదేశ్‌లో 31 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం
- నామినేటెడ్ పదవులను భర్తీ చేసిన ఎన్డీయే ప్రభుత్వం
- మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలకు కీలక బాధ్యతలు
- వివిధ సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తూ నియామకాలు
- ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ.. పూర్తి జాబితా విడుదల

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసింది. ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసిన నేతలకు తగిన గుర్తింపునిస్తూ, వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. ఈ మేరకు 31 మందితో కూడిన

వివరాలు 2లో..

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేసి మళ్లీ జరపాలి



- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో తీవ్ర అక్రమాలు జరిగాయన్న జగన్
- అధికారాన్ని దుర్వినియోగం చేసి చంద్రబాబు రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆరోపణ
- పోలీసులే దగ్గరుండి టీడీపీ దౌర్జన్యాలకు కాపలా కాశారని విమర్శ
- ఈ ఎన్నికలను రద్దు చేసి, కేంద్ర బలగాల పర్యవేక్షణలో తిరిగి నిర్వహించాలని డిమాండ్
- అక్రమాలపై ఆధారాలతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని వెల్లడి
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఈ రోజు ఒక బ్లాక్ డే అని వ్యాఖ్య

వివరాలు 2లో..

## లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను తీవ్రవాద సంస్థగా ప్రకటించండి

- కార్నీ ప్రభుత్వానికి కన్జర్వేటివ్ పార్టీ లేఖ
- ఈ గ్యాంగ్ సామాన్యులను భయభ్రాంతులకు గురి చేస్తోందని లేఖ
- నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తోందని, కెనడా పౌరులను దోచుకుంటోందని ఆందోళన

వివరాలు 2లో..



## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత
# ప్రజాస్వామ్యం గెలిచింది

- పులివెందులలో 30 ఏళ్లలో తొలిసారి ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేశారన్న లోకేశ్
- భయపెట్టి ఏకగ్రీవాలు చేసుకోవడం ప్రజాస్వామ్యం కాదని హితవు
- ఓటు హక్కు వినియోగించుకున్న పులివెందుల ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన లోకేశ్



పెన్ పవర్ డెస్క్: పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ జరిగింది. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పులివెందులలో ఈసారి జరిగిన ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని తెలిపారు. దశాబ్దాల తర్వాత పులివెందుల ప్రజలు ఎలాంటి

వివరాలు 2లో..

## 'కాల్చి పారేస్తా' అన్న పులివెందుల డీఎస్పీపై అంబటి రాంబాబు ఫైర్

- పులివెందుల వైసీపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ కార్యకర్తలకు డీఎస్పీ వార్నింగ్
- పోలీసు ఉద్యోగం ఇచ్చింది ప్రజలను కాల్చిపారేయడానికా? అని ప్రశ్నించిన అంబటి
- చంద్రబాబు, డీఐజీ అండగా ఉన్నారని అహంకారమా? అని మండిపాటు
- ఇది డీఎస్పీ అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్య
- వైసీపీ కార్యకర్తల గుండెలు మండిపోతున్నాయన్న అంబటి

వివరాలు 2లో..



## తీవ్ర ఉద్రిక్తతల నడుమ... ముగిసిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ పోలింగ్

- ఒంటిమిట్ట పోలింగ్ కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తత
- జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి సహా నేతలు కేంద్రంలోకి చొరబాటు
- పరిస్థితిని అదుపులోకి తెచ్చిన పోలీసులు, ఆందోళనకారుల చెదరగొట్టారు
- రెండు నియోజకవర్గాల్లోనూ టీడీపీ, వైసీపీ మధ్య హోరాహోరీ పోరు



పెన్ పవర్ డెస్క్:వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానా లకు మంగళవారం జరిగిన ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసిం ది. పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసింది. నిర్ణీత సమయానికి క్యూలైన్లలో నిలబడి ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే

వివరాలు 2లో..

## ధోనీ రూ.100 కోట్ల పరువు నష్టం కేసులో కదలిక...
# విచారణకు హైకోర్టు ఆదేశం!

- ధోనీ వేసిన రూ.100 కోట్ల పరువు నష్టం దావాలో కీలక పరిణామం
- పదేళ్ల తర్వాత కేసు విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మద్రాస్ హైకోర్టు
- ధోనీ వాంగ్మూలాన్ని రికార్డు చేసేందుకు అడ్వకేట్ కమిషనర్ నియామకం
- 2013 ఐపీఎల్ బెట్టింగ్ వివాదంపై మీడియా కథనాలపై ఈ దావా
- అక్టోబర్, డిసెంబర్‌లో క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరుకానున్న ధోనీ



పెన్ పవర్ డెస్క్:భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువు నష్టం దావా కేసులో కీలక ముందడుగు పడింది. దాదాపు దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసు విచారణను వేగవంతం చేస్తూ మద్రాస్ హైకోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది.

వివరాలు 2లో..

## గుజరాత్ లోని రిలయన్స్ రిఫైనరీని టార్గెట్ చేస్తాం



- రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీని లక్ష్యంగా చేసుకుంటామన్న పాక్ ఆర్మీ చీఫ్
- అమెరికా పర్యటనలో జనరల్ అసీమ్ మునీర్ వివాదాస్పద వ్యాఖ్యలు
- ఇది అణు బెదిరింపేనని తీవ్రంగా స్పందించిన భారత విదేశాంగ శాఖ
- ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య పెరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ తన అమెరికా పర్యటనలో భారత్‌పై తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తూ కవ్వింపులకు పాల్పడుతున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్ లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) రిఫైనరీని లక్ష్యంగా చేసుకుంటామని

వివరాలు 2లో..

## సైబర్ నేరాల్లో తెలంగాణ టాప్... దేశ సగటు కంటే 10 రెట్లు ఎక్కువ!

- సైబర్ నేరాల్లో దేశంలోనే తెలంగాణకు అగ్రస్థానం
- జాతీయ సగటు కంటే పది రెట్లు అధికంగా క్రైమ్ రేటు
- వెల్లడించిన జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సీఆర్‌బీ)
- జాబితాలో రెండో స్థానంలో నిలిచిన మరో దక్షిణాది రాష్ట్రం కర్ణాటక
- ఏపీలో 4.4 శాతంగా నమోదైన సైబర్ క్రైమ్ రేటు
- నేరాల కట్టడికి కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు



పెన్ పవర్ డెస్క్: సైబర్ నేరాల విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధికంగా అప్రతిష్ఠను మూటగట్టుకుంది. దేశవ్యాప్తంగా నమోదవుతున్న సైబర్ క్రైమ్ రేటుతో పోలిస్తే తెలంగాణలో దాదాపు 10 రెట్లు అధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ షాకింగ్ విషయాలను జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సీఆర్‌బీ) మంగళవారం విడుదల

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవన్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నారా? ఇక క్యాడర్ కు పండగేనా?

జనసేన పార్టీ అధినేత ఇక వేగం పెంచుతున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇప్పటి వరకూ ఒక లెక్క. ఈ నాలుగేళ్లు మరొక లెక్క. జమిలి ఎన్నికలు జరిగితే ముందుగానే ఎన్నికలు వస్తాయి. మరోసారి అధికారంలోకి రావాలన్న కసితో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఏడాది కాలంగా తన మంత్రిత్వ శాఖకే పరిమితమవుతూ దానిపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. పెద్దగా పార్టీని కూడా పట్టించుకోలేదు. అదే సమయంలో కాపు సామాజికవర్గానికి కూడా తాను ఎటువంటి ప్రయోజనం అధికారంలోకి వచ్చిన తర్వాత చేయలేదు. కేవలం తన మంత్రిత్వ శాఖను అర్థం చేసుకునేందుకే ఇంత సమయం పవన్ కల్యాణ్ తీసుకున్నారని చెబుతున్నారు.

**మంత్రిత్వ శాఖపైనే...**

తొలిసారి మంత్రిగా బాధ్యతలను చేపట్టడం అందులో ఫెయిల్ కాకూడదన్న భావనతోనే పవన్ జనానికి, క్యాడర్ కు దూరంగా ఉన్నారంటున్నారు. ఇక హనీమూన్ పీరియడ్ ముగియడంతో పాటు పవన్ పనితీరుపై విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. జనసేన నేతలు కూడా సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. తాము అప్పుల పాలయ్యామని, తమకు కనీసం పదవులు కూడా దక్కడం లేదని, కనీసం తమకు కూటమి పార్టీల్లో గౌరవం కూడా సరిగా దక్కడం లేదన్న అసంతృప్తితో ఉన్నారు. అందుకే పవన్ కల్యాణ్ పై గతంలో విమర్శలు చేస్తే వెంటనే సోషల్ మీడియా ద్వారానో, మీడియా సమావేశాలు పెట్టి ఖండించే వారు. కానీ గత కొద్ది రోజులుగా మాత్రం మౌనంగా ఉంటున్నారు.

**అసలుకే ఎసరు అని...**

ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే నాలుగేళ్లలో పార్టీ బలోపేతం మాట దేవుడెరుగు? అసలు కే ఎసరు వస్తుందని భావించి పవన్ కల్యాణ్ ఇక నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలతో సమావేశమవ్వడానికి నిర్ణయించుకున్నారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అదే సమయంలో కూటమి పార్టీలో కేర్ చేయని నియోజకవర్గాలను గుర్తించి అక్కడ పర్యటించేందుకు కూడా ప్లాన్ చేసుకుంటున్నట్లు సమాచారం. తద్వారా అక్కడి నేతల్లో జోష్ నింపడమే కాకుండా తెలుగుదేశం పార్టీ నేతలకు కూడా పరోక్ష హెచ్చరికలు జారీ చేయవచ్చని భావిస్తున్నారు.

**ఈ ప్రతిపాదనలతో...**

దీంతోపాటు మరో ప్రతిపాదనను కూడా చంద్రబాబు నాయుడు ముందు పవన్ కల్యాణ్ పెట్టే అవకాశముందని తెలిసింది. వరసగా అనేక నియోజకవర్గాల నుంచివస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి కూటమి పార్టీల అగ్రనేతల ఉమ్మడి సమావేశం నిర్వహించాలని కూడా చంద్రబాబును కోరనున్నట్లు తెలిసింది. కనీసం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా జనసేన నేతలను కొందరు టీడీపీ నేతలు అడ్డుకుంటుండటంతో అటువంటి విషయాలను కూడా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే ఆ నియోజకవర్గాల నేతలను పిలిపించి మాట్లాడాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. మొత్తం మీద పవన్ కల్యాణ్ తన రూటు మార్చి వెళ్లేందుకు రోడ్డు మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారట.

# ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలి

- మొదటి పేజీ తరువాయి

కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**భూములు కేటాయించిన సంస్థలకు వేగంగా అనుమతులు**

రాజధాని అమరావతిలో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. బిట్స్ పిలానీ, ఎక్స్ ఎల్ఆర్ఐ తదితర సంస్థలకు త్వరితగతిన భూమిని కేటాయించాలని సూచించారు. అలాగే ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన 72 సంస్థలు ఏమేరకు నిర్మాణాలు చేపడుతున్నాయో నిరంతరం పర్యవేక్షించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సంస్థలకు స్థలం ఇచ్చేస్తేనే పని పూర్తికాదని వీటికి అనుసంధానంగా పెట్టుబడులు, వెంచర్లు కూడా రావాలన్నారు. ఒక్కో ఇటుకా పేరిస్తేనే రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని సీఎం అన్నారు. రాజధాని నగరంలో పెట్టుబడులతో పాటు నగరాభివృద్ధి కూడా జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. పెద్ద ప్రాజెక్టులను సీబీఎన్ మాత్రమే సమర్ధంగా చేయగలుగుతారని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ కూడా చెప్పారని... ఈ క్రెడిబిలిటీకి నష్టం కలగకుండా చూడాలన్నారు. అమరావతిలో స్పోర్ట్ సిటీ, పర్యాటక ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్, బయోటెక్నాలజీ, విద్యాసంస్థలు, ఆసుపత్రులు ఇలా వివిధ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు.

# గుజరాత్ లోని రిలయన్స్ రిఫైనరీని టార్గెట్ చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

బెదిరించారు. ఈ రిఫైనరీ ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్-సైట్ రిఫైనింగ్ కాంప్లెక్స్‌గా గుర్తింపు పొందింది. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఒక విందు సమావేశంలో, మునీర్ ఆర్ఐఎల్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ చిత్రంతో పాటు ఖురాన్ శ్లోకాన్ని ప్రస్తావిస్తూ ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ప్రస్తావించారు. అంతేకాదు, భారత్ కు అణు హెచ్చరికలు కూడా చేశారు. అమెరికా నేలపై నుంచి మునీర్ చేసిన ఈ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ యొక్క యుద్ధోన్మాద వైఖరిని స్పష్టంగా చూపిస్తున్నాయని భారత్ అభిప్రాయపడింది. కాగా, మునీర్ న్యూక్లియర్ వార్నింగ్ నేపథ్యంలో... భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక, అణు సామర్థ్యంపై చర్చ మొదలైంది.

**సైనిక బలం: భారత్ ఆధిపత్యం**

ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ ప్రకారం, భారత్ సైనిక బలం పాకిస్థాన్ కంటే చాలా ఎక్కువ. భారత్‌లో సుమారు 14 లక్షల మంది సక్రియ సైనిక సిబ్బంది ఉన్నారు, వీరిలో 12.3 లక్షలు ఆర్మీ, 75,500 నౌకాదళం, 1,49,900 వైమానిక దళం, మరియు 13,350 కోస్ట్ గార్డ్‌లో ఉన్నారు. దీనికి విరుద్ధంగా, పాకిస్థాన్‌లో 7 లక్షల కంటే తక్కువ సైనిక సిబ్బంది ఉన్నారు. 5,60,000 మంది ఆర్మీ, 70,000 మంది వైమానిక దళం, మరియు 30,000 మంది నౌకాదళంలో ఉన్నారు. అంతేకాక, భారత్‌లో 25 లక్షల మంది పారామిలటరీ బలగాలు ఉండగా, పాకిస్థాన్‌లో కేవలం 5 లక్షల మంది మాత్రమే ఉన్నారు.

**న్యూక్లియర్ సామర్థ్యం: భారత్ ముందంజ**

రెండు దేశాలు న్యూక్లియర్ ఆయుధాలను కలిగి ఉన్నప్పటికీ, గత 20 ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే... భారత్‌లో 180 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉండగా, పాకిస్థాన్‌లో 170 ఉన్నాయని అంచనా. భారత్ అగ్ని-5 క్షిపణులు బహుళ లక్ష్యాలను ఒకేసారి ఛేదించగల మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీఎంట్రీ వెహికల్స్ (ఎంఐఆర్‌వీ) సాంకేతికతను కలిగి ఉన్నాయి. అగ్ని-5 రేంజ్ 5,000 నుంచి 8,000 కి.మీ. వరకు ఉండగా, పాకిస్థాన్ యొక్క షాహీన్-3 క్షిపణి రేంజ్ 2,750 కి.మీ. మాత్రమే.

# పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేసి మళ్లీ జరపాలి

పులివెందుల నియోజకవర్గంలోని ఒక చిన్న జడ్పీటీసీ సీటును లాక్కునేందుకు, రాజంపేటలో మరో చిన్న ఒంటిమిట్ట జడ్పీటీసీ సీటును బలవంతంగా చెరబట్టేందుకు ఒక గూండా మాదిరిగా చంద్రబాబు అరాచకాలు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారంటూ వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని రౌడీల రాజ్యం దిశగా నడిపిస్తున్నారని, ముఖ్యమంత్రిగా తనకున్న అధికారాన్ని దుర్వినియోగంచేస్తూ, అధికారులను చెప్పుచేతల్లోకి తీసుకుని, పోలీసులను వాడుకుని, ఈ ఎన్నికను తీవ్రవాదుల మాదిరిగా హైజాక్ చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా గాయపరిచిన ఈరోజు నిజంగా ఒక బ్లాక్ డే అని జగన్ అభివర్ణించారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేయాలని, కేంద్ర బలగాల ఆధీనంలో తిరిగి ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు.

**పోలీసుల సాయంతో రిగ్గింగ్**

చంద్రబాబు ప్రభుత్వం క్షుద్ర రాజకీయానికి తెరలేపిందని జగన్ విమర్శించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా, పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను ఓటర్లకు దూరంగా మార్చారని ఆరోపించారు. "నిన్న రాత్రి నుంచే బయట ప్రాంతాలకు చెందిన వందలాది మంది టీడీపీ కార్యకర్తలు గ్రామాల్లోకి చొరబడి, తెల్లవారుజాము నుంచే బూత్‌లను ఆక్రమించుకున్నారు. మా ఏజెంట్లపై, మహిళలపై దాడులు చేసి, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి తరిమికొట్టారు. ఓటర్ల నుంచి స్లిప్పులు లాక్కుని దొంగ ఓట్లు వేయించారు," అని జగన్ వివరించారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులే టీడీపీ నేతల అక్రమాలకు దగ్గరుండి కాపలా కాశారని, డీఐజీ కోయ ప్రవీణ్ వంటి అధికారులు ఈ అక్రమాలను ప్రోత్సహించారని ఆయన ఆరోపించారు.

**పాలనలో విఫలమయ్యే ఈ అరాచకాలు**

తన 15 నెలల పాలనలో చంద్రబాబు అన్ని రంగాల్లోనూ విఫలమయ్యారని, ప్రజల మద్దతు కోల్పోయారనే భయంతోనే ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని జగన్ విమర్శించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలను నాశనం చేశారు. విద్యార్థులకు ట్యాబులు, విద్యా దీవెన వంటి పథకాలను రద్దు చేశారు. కరెంట్ ఛార్జీల బాదుడు, ఇసుక, మట్టి, లిక్కర్ మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. ఇలాంటి పాలన చేస్తున్న చంద్రబాబుకు ప్రజలు ఎందుకు ఓట్లు వేస్తారు? ఆ నమ్మకం లేదు కాబట్టే ఈ అరాచకాలకు దిగారు," అని ఆయన అన్నారు.

**ఎన్నికలు రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలి**

రెండు చిన్న జడ్పీటీసీ స్థానాల కోసం ఇంతగా దిగజారాల్సిన అవసరం ఏముందని జగన్ ప్రశ్నించారు. 2017 నంద్యాల ఉప ఎన్నికలో కూడా ఇలాగే అక్రమాలు చేసి గెలిచినా, ఏడాదిన్నర తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు టీడీపీని చిత్తుగా ఓడించారని గుర్తుచేశారు. పులివెందుల ప్రజలు కూడా భవిష్యత్తులో చంద్రబాబుకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ ఎన్నికల అక్రమాలపై తమ వద్ద ఉన్న ఆధారాలతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఈ అన్యాయాన్ని నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు.

# 'కాల్చి పారేస్తా' అన్న పులివెందుల డీఎస్పీపై అంబటి రాంబాబు ఫైర్

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు ముగిశాయి. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లను మాత్రమే ఓటు వేసేందుకు లోపలకు అనుమతించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను భారీ భద్రత మధ్య కడపకు తరలించనున్నారు. మరోవైపు, పోలింగ్ జరుగుతున్న సమయంలో పులివెందులలోని వైసీపీ కార్యాలయానికి ఆ పార్టీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి వచ్చారు. ఈ క్రమంలో అవినాశ్ ను పోలీసులు వైసీపీ కార్యాలయంలోనే నిర్బంధించారు. దీంతో, అక్కడకు పెద్ద సంఖ్యలో చేరుకున్న వైసీపీ కార్యకర్తలు హంగామా సృష్టించారు. ఈక్రమంలో అక్కడి నుంచి వెళ్లిపోవాలని కార్యకర్తలను డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశించారు. దీంతో, వైసీపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో, అక్కడే ఉన్న పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ వైసీపీ కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాల్చిపడేస్తా నా కొ..కా.. నువ్వు తాగి మాట్లాడొద్దు... ఏమనుకుంటున్నావ్.. యూనిఫాం ఇక్కడ" అంటూ గట్టిగా హెచ్చరించారు.

డీఎస్పీ వ్యాఖ్యలపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు. పోలీసు ఉద్యోగం ఇచ్చింది ప్రజలను కాల్చిపారేయడానికా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డీఐజీ ప్రవీణ్ అండగా ఉన్నారని అహంకారమా? అని మండిపడ్డారు. కార్యాలయంలో ఓవైపు ఎంపీ ఉండగానే... బయట కార్యకర్తలను కాల్చిపారేస్తాను అనడం డీఎస్పీ అహంకారానికి నిదర్శనమని అన్నారు. టీడీపీని గెలిపించడానికే ఖాకీ దుస్తులు వేసుకున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాకీ బదులు పచ్చ చొక్కాలు వేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. కేవలం రెండు జడ్పీటీసీల కోసం చంద్రబాబు ఇంత దారుణాలకు ఒడిగట్టాలా? అని అంబటి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు వందేళ్ల వెనుకకు తీసుకెళ్లారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రారంభించిన ఈ సంప్రదాయం ఆయనను, ఆయన కుమారుడిని వెంటాడదా? అని వ్యాఖ్యానించారు. ఈరోజు జరిగిన పరిణామాలతో వైసీపీ కార్యకర్తల గుండెలు మండిపోతున్నాయని చెప్పారు.

# తీవ్ర ఉద్రిక్తతల నడుమ... ముగిసిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ పోలింగ్

- మొదటి పేజీ తరువాయి

అవకాశాన్ని కల్పించారు. పులివెందులలో 15 పోలింగ్ కేంద్రాలు, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికే పులివెందులలో 71.36 శాతం, ఒంటిమిట్టలో 66.39 శాతం ఓటింగ్ నమోదైంది.

ఈ ఉప ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల్లోనూ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య గట్టి పోటీ కనిపించింది. పులివెందులలో టీడీపీ తరఫున బీటెక్ రవి అర్ధాంగి మారెడ్డి లతారెడ్డి, వైసీపీ తరఫున హేమంత్‌రెడ్డి ప్రధాన అభ్యర్థులుగా బరిలో నిలిచారు. ఒంటిమిట్టలో టీడీపీ నుంచి ముద్దు కృష్ణారెడ్డి, వైసీపీ నుంచి ఇరగం రెడ్డి పోటీ పడ్డారు. రెండు చోట్లా మొత్తం 11 మంది చొప్పున అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు.

కాగా, ఒంటిమిట్టలో పోలింగ్ సందర్భంగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోకి వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మేనమామ కె. రవీంద్రనాథ్ రెడ్డి తన అనుచరులతో కలిసి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో వారు పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న బారికేడ్లు, కుర్చీలను తోసివేయడంతో అక్కడ గందరగోళం చెలరేగింది. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వైసీపీ నేతలను చెదరగొట్టి, పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.

# లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను తీవ్రవాద సంస్థగా ప్రకటించండి

కెనడాలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కోరుతూ కన్జర్వేటివ్ పార్టీ తాజాగా మార్క్ కార్నీ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ గ్యాంగ్ సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, వీరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

కెనడాలో బిష్ణోయ్ గ్యాంగ్ ఆగడాలు పెరుగుతున్నాయంటూ స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కపిల్ శర్మ కేఫ్‌పై రెండుసార్లు కాల్పులు జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ కాల్పుల్లో బిష్ణోయ్ గ్యాంగ్ పాత్ర ఉందనే వాదనలు వినిపించాయి. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కన్జర్వేటివ్ పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తోందని, కెనడా పౌరులను దోచుకుంటోందని, హత్య కేసుల్లో వారి ప్రమేయం ఉందని కెనడా ఎంపీ ఫ్రాంకా కాపుటో ఆ లేఖలో పేర్కొన్నారు. స్థానికంగా, విదేశాల్లో పలు హింసాత్మక ఘటనలకు తామే బాధ్యులమని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుందని గుర్తు చేశారు. రాజకీయ, మతపరమైన, సైద్ధాంతిక కారణాలతో ఈ గ్యాంగ్ అనేక సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందని, ఈ అంశాలన్నీ వారిని ఉగ్రవాద సంస్థ జాబితాలో చేర్చడానికి తగిన కారణాలని లేఖలో పేర్కొన్నారు. తద్వారా వీరి కార్యకలాపాలను అణిచివేసేందుకు భద్రతా సంస్థలకు అవకాశం ఉంటుందని తెలిపారు. బిష్ణోయ్ గ్యాంగ్ కార్యకలాపాలపై పలువురు కెనడా రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. బ్రాంప్టన్ మేయర్ పాట్రిక్ బ్రౌన్ సహా నలుగురు కెనడియన్ నేతలు గతంలో ఇలాంటి విజ్ఞప్తులు చేశారని తెలిపారు. బ్రిటిష్ కొలంబియా ప్రీమియర్ డేవిడ్ ఈబే, అల్బెర్టా ప్రీమియర్ డేనియల్ స్మిత్, సర్రే మేయర్ బ్రెండా లాకీలు కూడా బిష్ణోయ్ గ్యాంగ్‌పై చర్యలు తీసుకోవాలని కోరిన వారిలో ఉన్నారని వెల్లడించారు. ఈ గ్యాంగ్‌పై చర్యలు తీసుకోవడానికి రాజకీయంగా ఏకాభిప్రాయం ఉందని స్పష్టం చేశారు.

# ఏపీలో 31 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం..

- మొదటి పేజీ తరువాయి

జాబితాను ప్రభుత్వం మంగళవారం అధికారికంగా విడుదల చేసింది. సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేస్తూ ఈ నియామకాలు చేపట్టడం గమనార్హం. ఈ పదవుల కేటాయింపులో ప్రభుత్వం బీసీ వర్గాలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించింది. మొత్తం 31 పోస్టులలో 17 పదవులను బీసీలకే కేటాయించి సామాజిక న్యాయం పట్ల తమ నిబద్ధతను చాటుకుంది. వీరితో పాటు ఓసీ వర్గానికి 6, ఎస్సీలకు 4, ఎస్టీలకు 1, మైనార్టీలకు 2 చొప్పున పదవులను కేటాయించారు. ఈ నియామకాల ద్వారా అన్ని వర్గాలకు సమ ప్రాతినిధ్యం కల్పించే ప్రయత్నం చేసినట్లు స్పష్టమవుతోంది. మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ నేతలకు కూడా ఈ జాబితాలో సముచిత స్థానం కల్పించారు.

# ధోనీ రూ.100 కోట్ల పరువు నష్టం కేసులో కదలిక... విచారణకు హైకోర్టు ఆదేశం!

- మొదటి పేజీ తరువాయి

విచారణలో భాగంగా ధోనీ వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు ప్రత్యేకంగా ఒక అడ్వకేట్ కమిషనర్‌ను నియమిస్తున్నట్లు కోర్టు ప్రకటించింది.

**విచారణకు అడ్వకేట్ కమిషనర్**

జస్టిస్ సీవీ కార్తీకేయన్ ఈ కేసుపై విచారణ జరిపారు. కేసు విచారణను వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు, ధోనీ వాంగ్మూలంతో పాటు ఇతర సాక్ష్యాధారాలను నమోదు చేయడానికి అడ్వకేట్ కమిషనర్‌ను నియమించారు. దీనివల్ల అనవసర జాప్యం నివారించవచ్చని న్యాయస్థానం అభిప్రాయపడింది. క్రాస్ ఎగ్జామినేషన్ కోసం ఈ ఏడాది అక్టోబర్ 20, డిసెంబర్ 10 తేదీల్లో తాను అందుబాటులో ఉంటానని ధోనీ తరఫున కోర్టుకు తెలిపారు. విచారణకు పూర్తిగా సహకరిస్తానని, కోర్టు, కమిషనర్ సూచనలను పాటిస్తానని ఆయన తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

**కేసు పూర్వాపరాలు**

2013లో ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్, బెట్టింగ్ కుంభకోణం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ వివాదంపై కొన్ని మీడియా సంస్థలు, జర్నలిస్టులు టీవీ చర్చల్లో తనపై నిరాధారమైన వ్యాఖ్యలు చేశారని, తన ప్రతిష్ఠకు తీవ్ర నష్టం కలిగించారని ఆరోపిస్తూ ధోనీ 2014లో ఈ పరువు నష్టం దావా వేశారు. తన పరువుకు నష్టపరిహారంగా రూ.100 కోట్లు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కుంభకోణం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లపై రెండేళ్ల నిషేధం పడింది. సీఎస్‌కే అధికారి గురునాథ్ మీయప్పన్, రాజస్థాన్ రాయల్స్ యజమాని రాజ్ కుంద్రా వంటి ప్రముఖులపై ఆరోపణలు వచ్చాయి. అయితే ఈ వివాదంలో ధోనీపై వ్యక్తిగతంగా ఎలాంటి ఆరోపణలు లేనప్పటికీ, మీడియా కథనాలు హద్దులు దాటాయని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తాజాగా హైకోర్టు ఆదేశాలతో, పదేళ్లుగా నలుగుతున్న ఈ కేసు విచారణ త్వరగా పూర్తయ్యే అవకాశం కనిపిస్తోంది.

# సైబర్ నేరాల్లో తెలంగాణ టాప్... దేశ సగటు కంటే 10 రెట్లు ఎక్కువ!

- మొదటి పేజీ తరువాయి

చేసిన 2022 మధ్యంతర డేటా వెల్లడించింది.

ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ రేటు సగటున 4.8 శాతంగా ఉండగా, తెలంగాణలో ఇది 40.3 శాతంగా నమోదైంది. దీంతో ఈ జాబితాలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే సైబర్ నేరగాళ్లు ఎక్కువగా క్రియాశీలంగా ఉన్నట్లు ఈ నివేదిక సూచిస్తోంది. తెలంగాణ తర్వాత కర్ణాటక రెండో స్థానంలో ఉంది. ఇతర రాష్ట్రాల

విషయానికొస్తే, మహారాష్ట్రలో సైబర్ క్రైమ్ రేటు 6.6 శాతంగా నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 4.4, అసోంలో 4.9, ఉత్తరప్రదేశ్, ఒడిశాలలో 4.3 శాతం చొప్పున ఉంది. పెద్ద రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ కేవలం 0.4 శాతం క్రైమ్ రేటుతో మెరుగైన

స్థానంలో నిలవడం గమనార్హం. కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఢిల్లీ 3.2 శాతం, పుదుచ్చేరి 3.9 శాతం క్రైమ్ రేటుతో సైబర్ నేరాలకు హాట్‌స్పాట్‌లుగా మారాయి. ఢిల్లీ పోలీసుల డేటా ప్రకారం, 2024లో సైబర్ మోసాల ద్వారా ఢిల్లీ వాసులు రూ. 817 కోట్లు నష్టపోయారు. 2025లో జూన్ 30 నాటికి మొదటి ఆరు నెలల్లోనే రూ. 70.64 కోట్లు కోల్పోయారు.

దేశంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఇటీవల లోక్‌సభకు తెలిపారు. ఇందులో భాగంగా 'ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్' (I4C) ఏర్పాటు చేశామని, ఆన్‌లైన్‌లో ఫిర్యాదుల కోసం 'నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్' (cybercrime.gov.in) ప్రారంభించామని వివరించారు. దీంతో పాటు, మహిళలు, చిన్నారులపై జరిగే సైబర్ నేరాలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు పోలీస్ విభాగాల్లో ప్రత్యేక యూనిట్లను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# పులివెందులలో 30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచింది

- మొదటి పేజీ తరువాయి

భయాలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వ్యాఖ్యానించారు. గత 30 సంవత్సరాలుగా పులివెందులలో భయానక వాతావరణం ఉండేదని, కానీ ఈ ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు వేయడం గొప్ప మార్పుకు సంకేతమని లోకేశ్ పేర్కొన్నారు. స్వేచ్ఛగా ఓటు వేసిన పులివెందుల ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

వైసీపీ వైఖరిని ఎండగడుతూ, "వైసీపీ మూర?త్వానికి మరణం లేదని మరోసారి రుజువైంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలను సక్రమంగా నిర్వహించడమే తప్ప, ప్రజలను భయపెట్టి ఏకగ్రీవాలు చేసుకోవడం కాదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిందని, ప్రస్తుతం ప్రజలు నిర్భయంగా తమ అభిప్రాయాన్ని వెల్లడించగలుగుతున్నారని లోకేశ్ పేర్కొన్నారు.

## ప్రమాదభరితంగా విద్యుత్ తీగలు





**అమలాపురం రూరల్, పెన్ పవర్ ఆగష్టు: 12:** అంబెద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సమీపంలోని సమనస శ్రీరామ్ పబ్లిక్ స్కూల్ నుండి విలసవిల్లి వెళ్లే దారి లో విధ్యుత్ తీగలు వ్రేలాడుతు ప్రమాదానికి చేరువలో ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి కానవస్తుంది. ప్రయాణీకులు ఈ మార్గం గుండా వెళ్లేందుకు భయపడిపోతున్నరు ఈ రోడ్డు మార్గంలో వెళ్ళాలి అంటే అరచేతిలో ప్రాణాలు పట్టుకుని నడవ వలసిందే.
వాహనాలు వస్తే ఏ వైరు తెగి మీద పడుతుందో నని భయాన్ని వ్యక్తం చేస్తున్నారు
పక్కనే గృహాలు ఉన్నాయి. అయినప్పటికి కిందకు వ్రేలాడుతున్న తీగలను పట్టించుకునే నాధుడే లేడు.
రోడ్డు మీద నడిచి వెళ్తుంటే వైర్ తగిలే పరిస్థితి ఉంది.
చిన్న పిల్లలు పాటశాల లకు వేళ్లేందుకు భయపడుతున్నా సంబంధిత అధికారులు స్పందించడంలేదు
ఇప్పటికేనా విద్యుత్ అధికారులు స్పందించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## అధికారులు క్రమశిక్షణ చర్యలకు బాధ్యత వహించాలి



జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 12:** అన్నదాత సుఖీభవ సీఎం కిసాన్ పథకానికి సంబంధిచి ఆధార్ మిస్ మ్యాచింగ్ క్రాస్ వెరిఫికేషన్ వంటి ఐదు రకాల అంశాల తనిఖీపై రెవెన్యూ వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపుతూ మొదటి విడత నిధులు మంజూరుకు పాటుపడాలనీ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అమరావతి నుండి రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి,కార్యదర్శి ఎన్.ప్రభాకర్ రెడ్డిలు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీకై సబ్ రిజిస్టర్ కార్యాలయాల రికార్డులతో పట్టాదారు పాస్ పుస్తక వివరాలు విచారణ పంపిణీకై సన్నద్ధత,కుల ధ్రువీకరణ పత్రాలు సుమోటాగా ధ్రువీకరణ రెగ్యులర్ విచారణ ప్రక్రి యలో పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ విచారణ అధికారుల నుండి పెండింగ్‌లో ఉన్న సాధారణ విచారణ నివేదికలను తెప్పించుకుని గడువు లోగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో ఒకటికి రెండుసార్లు క్షేత్రస్థాయిలో వంశవృక్షం కుటుంబ పెద్ద వివరాలు ఆధారంగా విచారిస్తూ అర్హత కలిగిన కులధ్రువీకరణ పత్రాలు నిర్దేశిత గడువు లోగా మంజూరు చేయాలన్నారు.జాయింట్ ఎల్ పి ఎం విభజన ప్రక్రియలో అభ్యంతరాలు లేని వాటికి తొలి దశలో విభజన ప్రక్రియ పూర్తి చేసి పథకాలు అమ లుకు చొరవ చూపాలన్నారు. పెండింగ్ అంశాలపై విచారణపై దృష్టి పెట్టి రెండవ దశలో అర్హులకు న్యాయం చేకూర్చాలన్నారు.పట్టాదారు పాస్ పుస్తకాల విచారణ వీఆర్వోలకు లక్ష్యాలు నిర్దేశించి సమ న్వయంతో ప్రక్రియ పూర్తి అయిన పిదప ముద్రింప బడిన పాస్ పుస్తకాలు సంబంధిత ప్రజా ప్రతినిధుల సమక్షంలో పంపిణీకై చర్యలు చేపట్టాలన్నారు.
ఈ ప్రాధాన్యత అంశాల పై ప్రభుత్వం స్పష్టమైన సూచనలను జారీ చేసిందన్నారు.ఆ ప్రకారం సిబ్బంది నడుచుకోవాలని లేని పక్షంలో క్రమశిక్షణా చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరించారు.వేగవంతం చేయడానికి సమయ షెడ్యూల్ ఇవ్వా లని ప్రభుత్వం ఆదేశించిందన్నారు నిర్ణీత వ్యవధిలోపు విచారణ పూర్తి చేయడంలో విఫలమైనందుకు విచారణ అధికారులు క్రమశిక్షణా చర్యలకు బాధ్యత వహిం చాల్సి ఉంటుందన్నారు. సమస్యలు పరిష్కారంలో ఉన్న అభ్యంతరాలు కారణాలపై వివరణాత్మక నివేదికలను రిమార్క్స్ కాలంలో నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తీ,డిఆర్ఓ కే మాధవి, ఆర్డీవోలు పి శ్రీకర్, డి. అఖిల, జిల్లా వ్యవ సాయ అధికారి బోసు బాబు, సర్వే ఏడి కే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కార్యదర్శులు, విస్తరణ అధికారుల కొరతతో..
## సేవలందక కలత!




**ఏలూరు ఆగస్టు 12 పెన్ పవర్:** దెందులూరు నియోజకవర్గం లో కార్యదర్శులు, విస్తరణాధికారుల కొరత నెలకొంది. గ్రామీణ ప్రాంతాల పాలనలో వీరి పాత్ర ఎంతో కీలకం. పూర్తిస్థాయిలో లేక ఉన్నవారే ఐదారు పంచాయతీల బాధ్యతలు చూస్తున్నారు. ఏలూరు గ్రామీణ, పెదపాడు, పెదవేగి, దెందులూరు పంచాయతీల్లో ప్రధానంగా పారిశుద్ధ్యం, కాలువల్లో పూడికతీత, మంచినీటి సరఫరా వంటి పనుల పర్యవేక్షణ కష్టంగా మారింది. జనన,మరణ, ధ్రువపత్రాల జారీ, పన్నుల వసూళ్లు, సర్వే కార్యక్రమాలు, ఇతర సేవ లకు కూడా ఆటంకం ఏర్పడుతోంది. గ్రేడ్- 2,4,5 కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. రూ.25 లక్షల నుండి రూ. కోటి ఆదాయం వచ్చే గ్రామాలకు సైతం గ్రేడ్-1 కార్యదర్శులు లేకపోవడం గమనార్హం. దెందులూరు నియోజకవర్గం వట్లూరు, పెదపాడు, ఏపూరు, ఏలూరు రూరల్ మండలం జాలిపూడి, దెందులూరు మండలం దెందులూరు, ద్వారకాతిరుమల మండలం ద్వారకాతిరుమల, భీమడోలు మండలం గుండుగొలను, ఇంచార్జి కార్యదర్శుల కొనసాగించాల్సిన పరిస్థితి. ఒక్కో మండలంలో దాదాపు పది మంది పై చిలుకు గ్రేడ్-5 ఫైవ్ కార్యదర్శి లో ఉన్నప్పటికీ విధులపై పూర్తి అవగాహనకు సమయం పట్టడంతో పనుల్లో జాప్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నామనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఇ ఓ ఆర్ డి ల కొరత**

ఏలూరు, దెందులూరు, పెదపాడు, భీమడోలు,మండలాల్లో యు ఆర్ డి ల కొరతతో గ్రామ పంచాయతీల పరిధిలో పర్యవేక్షణ కొరవడి గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదు. మండల స్థాయి అధికారులు మండల కేంద్ర కార్యాలయం నుండి కుర్చీలు వదలకుండా కార్యదర్శులను కార్యాలయానికి పిలిపించి ఆదేశాలు ఇవ్వడం మినహా, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏ మేరకు పరిష్కారం అవుతున్నాయి అనే విషయం పరిశీలించడానికి ప్రభుత్వం ఎంపీడీవోలకు వాహనాల అలవెన్స్ చెల్లిస్తున్నా, మండల స్థాయి అధికారులు బిల్లులు డ్రా చేసుకోవడం తప్ప, క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయడం లేదని, పెదపాడు మండలంలో పలు గ్రామాల ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

## నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్ - 2025కు మద్దతు తెలిపిన ఎంపీ సానా సతీష్ బాబు

### పిఎం-ఎబిహెచ్ఐఎం పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,271.80 కోట్లు- కేంద్ర సమాధానం




**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, ఆగస్టు 12:** రాజ్యసభలో నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్ -2025పై మాట్లాడుతూ, తెలుగు దేశం పార్టీ తరపున మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరపున మద్దతు ప్రకటించిన ఎంపీ సానా సతీష్ బాబు, ఈ బిల్లు దేశ క్రీడా పాలనలో మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.
తాను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఉన్న అనుభవాన్ని ప్రస్తావిస్తూ, నిజమైన క్రీడా ప్రతిభ గ్రామీణ స్థాయిలో తయారవుతుందని, ఈ బిల్లు ఆ ప్రతిభను వెలికితీసే సమగ్ర వ్యవస్థను నిర్మించడానికి దోహదం చేస్తుందని చెప్పారు. సేఫ్ స్పోర్ట్స్ రూల్స్, వేగవంతమైన ఫిర్యాదు పరిష్కార విధానం, న్యాయమైన ఎంపిక పద్ధతులు వంటి క్రీడాకారుల రక్షణ చర్యలు తొలిసారిగా ఈ చట్టంలో స్థానం పొందినట్లు వివరించారు.అంతర్జాతీయ స్థాయిలో కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ తరహాలో వివాదాలనుపరిష్కరించడానికి నేషనల్ స్పోర్ట్స్ ట్రైబ్యునల్ ఏర్పాటు చేయడం, పాలక మండళ్లలో వయస్సు పరిమితి 25%-%70 ఏళ్ల మధ్య ఉండడం, ఎన్నికల పారదర్శకతకు నేషనల్ ప్యానెల్ ఆఫ్ ఎలెక్టర్ ఆఫీసర్స్ వ్యవస్థను ప్రవేశపెట్టడం వంటి అంశాలు దేశ క్రీడా పరిపాలనలో సమతుల్యతను, నమ్మకాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.
క్లాజ్ 30 ద్వారా అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులను కేంద్రం స్వీకరించే అవకాశం ఉండడం రాష్ట్ర క్రీడా రోడ్‌మ్యాప్‌కు అనుకూలమని, గ్రామీణ సదుపాయాల అభివృద్ధి, జాతీయ ఈవెంట్ల నిర్వహణ, క్రీడాకారుల శిక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వినియోగం విస్తృతమవుతుందని అన్నారు. బీసీసీఐ క్రీడా పాలనలో ఆదర్శంగా నిలిచిందని, 2028లో క్రికెట్ ఒలింపిక్స్‌లో తిరిగి ప్రవేశించనుండగా, 2036 సమ్మర్ ఒలింపిక్స్‌ను భారత్ ఆతిథ్యం ఇవ్వాలన్న లక్ష్యంతో ఈ బిల్లు కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.
బిల్లును తీసుకువచ్చిన క్రీడా శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవియాకు ధన్యవాదాలు తెలుపుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత క్రీడలు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.అదే రోజు రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ తెలిపారు, ప్రధాని ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పిఎం-ఎబిహెచ్ఐఎం) కింద ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు రూ.1,271.80 కోట్లు ఆమోదించ బడ్డాయని.ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 1,786 సబ్‌సెంటర్లు (హెల్త్ %డ% వెల్నెస్ సెంటర్లు), 45 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 26 పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 24 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు నిర్మాణం లేదా అప్‌గ్రేడ్ చేయబడనున్నాయి.కాకినాడ జిల్లా ప్రత్యేక ప్రాజెక్టులు:2 పట్టణ ఆరోగ్య కేంద్రాలుఏరియా హాస్పిటల్, తుని లో ఒక పబ్లిక్ హెల్త్ ల్యాబ్
రంగరాయ మెడికల్ కాలేజీలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ఈ ప్రాజెక్టుల కోసం 2024%-%25లో మాత్రమే కేంద్రం నుంచి రూ.39.07 కోట్లు విడుదల చేయగా, ఖర్చు రూ.65.16 కోట్లకు చేరింది. పూర్వ నిధులు, రాష్ట్ర వాటాను సమర్థంగా వినియోగించి నందున ఈ ప్రాజెక్టులు పూర్తయ్యాక కాకినాడతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక, అత్యవసర వైద్య సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయని ఎంపీ సానా సతీష్ బాబు పేర్కొన్నారు.

### అన్నదాత పెండింగ్
## నెలాఖరికి పూర్తి చేయాలి



ఆర్డీవో తహసిల్దార్ సర్వేయర్లతో రివ్యూ సమావేశం
జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 12:** జిల్లాస్థాయి అధికారులు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల లక్ష్యసాధనలో కీలకంగా వ్యవహరించి నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆర్డీవోలు మండల తాసిల్దార్లు మండల సర్వేయర్లు తో సమావేశం నిర్వహించి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్, తల్లికి వందనం పెండింగ్ అంశాలు షెడ్యూ ల్ కులాల వారికి బరియల్ గ్రౌండ్ కొరకు స్థల సేకరణ, మండలాల వారిగా పట్టాదా రు పాస్ పుస్తకాల వీఆర్వోల ద్వారా తనిఖీ, గ్రామ సర్వీస్ ఈనాం భూములకు సంబంధించి పత్రాలు లేని భూములను సబ్ రిజిస్టర్ భూ భూ రికార్డులతో 20 సంవ త్సరాల వ్యవధిలో సరిపోల్చి హక్కులు గుర్తించడం, లేఔట్లలో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తింపు, ఐవీఆర్ఎస్ మూడు ప్రశ్నలకు సంబంధించి నోటీ సులు జారీ కుల ధ్రువీకరణ విచారణ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత పెండింగ్ అంశాలను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జాయింట్ ఎల్పీఎంలు విభజనకు కుల ధ్రువీకరణ పత్రాల పెండింగ్ పరిష్కారానికి గ్రామ సర్వీస్, ఈ నామ్ భూముల హ క్కుల గుర్తింపుకు గడువు లను విధించారు. ఈ గడువులలో టైం లైన్ ప్రకారం అన్ని ప్రక్రియలను పూర్తిచేసి నిర్దేశిత లక్ష్యాలను చేరు కోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబం ధనల మేరకు అన్ని రకాల ప్రక్రియలను నిర్వ హించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి మాట్లాడుతూ వీఆర్వోలకు గ్రామాల వారీగా లక్ష్యాలను నిర్దేశించి సమ యపాలన పాటిస్తూ బృందాల ద్వారా విచారణ ప్రక్రియలను చేపట్టాలన్నారు.ఐవిఆర్ఎస్ ప్రతిస్పంద నలపై ఎప్పటికప్పు డు నోటీ సులు జారీ చేస్తూ తప్పులు సరిదిద్దాలన్నారు. షెడ్యూల్ కులాల బరియల గ్రౌండ్లకు ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేయాలని లేని పక్షంలో ప్రైవేటు భూములను అంచనా లతో ప్రతిపా దించాలని ఆదేశిం చారు అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూములలో ఇల్లు నిర్మించుకున్న వారికి జీవో నెంబర్ 30 ప్రకారం హక్కుల సంక్రమింపజేయాలని ఆదేశించారు. లేఔట్లలో ఖాళీ జాగాల రీ వెరిఫికేషన్ పూర్తి చేసి ఒకే చోట చేర్చిన పక్షంలో ప్రభు త్వపరంగా భవిష్యత్ అవ సరాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆ ప్రకారం తాసిల్దా ర్లు సాధ్యా సాధ్యాలను బట్టి యోచన చేయాలని సూచించా రు. కుల ధ్రువీకరణ విచారణను సుమోటాగా చేపట్టాలని హౌస్ హెల్డ్ సర్వే రేషన్ కార్డు డేటా జనరల్ కేటగిరి అంశాలలో కరెక్ట్ గా విచారించి మ్యాపింగ్ చేస్తూ కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలన్నారు. దరఖాస్తు లను తిరస్కరించకుండా మరల మరొకసారి విచారణ చేసి అర్హత మేరకు పత్రాలు జారీ చేయా లన్నారు. ఆధార్ మిస్ మ్యాచ్ వంటి ఐదు రకాల పెండింగ్ అంశాలను కృతజ్ఞతలు పూర్తిచేసి అర్హులైన రైతాంగానికి మొదటి విడత అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు మంజూరుకు పాటుపడా లన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి ఆర్డిఓ లు పి శ్రీకర్ డి అఖిల,ఏవో కాశీ విశ్వేశ్వరరావు, తాసిల్దార్లు సర్వేయర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు



సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 12:జాతీయ పురుగుల నివారణ కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఏ వి కే చైతన్య, డాక్టర్ యేసు రాణి ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా డాక్టర్ ఏవీకే చైతన్య మాట్లాడుతూరెండేళ్లు పైబడిన ప్రతిఒక్క విద్యార్థి నులి పురుగు నివారణ మాత్రలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఏవికే చైతన్య సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నులి పురుగుల నివారణపై అవగాహన కల్పించారు. నులిపురుగు వల్ల వ్యక్తి అలసటకు గురవుతాడని, చదువు మీద శ్రద్ధ ఉండదని, జ్ఞాపక శక్తి తగ్గిపోతుందని, శారీరక పెరుగుదల తగ్గిపోతుందని, ఏ విధమైన ఆటలు ఆడుకోలేదని తెలిపారు. ప్రతి విద్యార్థి నులి పురుగు నివారణ మాత్రలు ఆల్బెండజోల్ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రైవేట్ స్కూల్ కాలేజీల్లో అంగన్వాడి కేంద్రాల్లో సంవత్సరం నుండి 19 సంవత్సరాలు ఉన్న వారికి 98% నులి పురుగుల నివారణ అల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, గ్రామ సర్పంచ్ కాండ్రపు ముత్యాలు, ఎంపీహెచ్ఓ వైయస్ రాయుడు, కె.ఆదిలక్ష్మి, సూపర్వైజర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు,



# నులిపురుగుల నివారణ మాత్రలు మింగించిన వైద్య ఆరోగ్య సిబ్బంది



గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 12 : మంగళవారం నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్బంగా మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్స్ నందు విద్యార్థులచే ఆల్బెండాజోలు మాత్రలు మింగంచడమైనదని జి. కొత్తపల్లి పి. హెచ్. సి వైద్యాధికారి డా. తిరన్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ తిరన్,ప్రధానోపాధాయులు టి. సత్యన్నారాయణ రెడ్డి, స్కూల్ కోఆప్షన్ సభ్యులు చోడిశెట్టి గోపినాధ్ గుప్త ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు పవన్, రమణ, ఎమ్ఎల్ హెచ్ పి. అనూష, ఏఎన్ఎమ్ ప్రభావతి, ఆశా రాణి స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలో వైద్య సిబ్బంది 13095 మందికి మాత్రలు వేశారని మిగిలినవారికి ఆగస్టు 25వ తేదీన జరిగే మాప్ అప్ రౌండ్ లో వేస్తారని డాక్టర్. తిరన్ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో అర్ధ ఏకాహం





ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 12:డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని క్షేత్రపాలకుడైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో, నాగభూషణం సంకీర్తన భజన సమాజం ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం అర్ధ ఏకాహం భక్తి శ్రద్ధలతో మంగళవారం నిర్వహించారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం 6 గంటల వరకు సాగింది.

సుమారు 30మంది భజన కళాకారులు స్వామివారి సన్నిధిలో భజనలతో, హరికథలతో భక్తులను ఆధ్యాత్మిక లోకంలో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తి స్ఫూర్తితో మార్మోగింది.

కార్యక్రమంలో ఉండవల్లి నాగభూషణం, ధనుంజయరాజు, భరతరాజు, గోవిందు, వెంకటేశ్వర్లు, వెంకన్న, గెడ్డ వెంకట్రావు, భరత్ రాజు, పోలయ్య, కిట్టారావ్ తదితరులు పాల్గొన్నారు. భజనల ముగింపులో స్వామివారికి ప్రత్యేక మంగళహారతులు సమర్పించారు.

# బిజెపి ఆధ్వర్యంలో హార్ ఘర్ తిరంగా ర్యాలీ






అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 12 :అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో అమలాపురం పట్టణం లో పట్టణ బీజేపీ అధ్యక్షులు అయ్యల భాషా ఆద్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమలాపురం పట్టణంలో ఉన్న సర్ సివి రామన్ స్కూల్ విద్యార్థులతో కలిసి 150 మీటర్ల జాతీయ జాతీయ జెండా తో శుభ కలశం వద్ద నుంచి గడియార స్తంభం,హై స్కూల్ సెంటర్ నుండి తిరిగి సర్ సివి రామన్ వరకు భారీ ర్యాలీ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ,జాతీయ కౌన్సిల్ మెంబర్,మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు,హర్ ఘర్ తిరంగా ప్రోగ్రామ్ జోనల్ ఇంచార్జి నల్లా పవన్ కుమార్, సర్ సివి రామన్ స్కూల్ అధినేత రవణం వేణుగోపాల్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, లయన్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు సుధా గణపతి, ఛాంబర్ కార్యదర్శి కొమ్మూరి ప్రసాద్, మేడిచర్ల త్రిమూర్తులు, అయినవిల్లి మండల బీజేపీ అధ్యక్షులు యనమదల వెంకటరమణ,డీవీఎస్ రాజు, సంసాని రత్నకుమార్, పావులూరి వెంకట్, చిట్టూరి రాజేశ్వరి,యనమదల రాజ్యలక్ష్మి, మోకా ఆదిలక్ష్మి, కొండేటి జయలక్ష్మి, ఎస్.సాదిక్, స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం.



మండపేట. పెన్ పవర్.ఆగస్టు 12:మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీకర రోబోటిక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి, రమా డెంటల్ హాస్పిటల్ సంయుక్త సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి కె వి శ్రీనివాస రావు ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

మండపేట పరిసర ప్రాంతాల ప్రజలు సుమారు 300 మంది పాల్గొన్నారు. బి. పి, షుగర్, ఈ సి జి, కంటి పరీక్షలు చేయించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవ చేయడం ఆనందాన్ని ఇస్తుందని క్యాంపు వైద్యులు అన్నారు. హాస్పిటల్ సిబ్బంది ఉచితంగా మందులు అందించారు.ఈ కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్ , అధ్యాపకులు వెంకన్న, డా.మధు కుమార్, రాజేష్, అభినయ్, అంజి, వైద్యులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం





అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 12 :హెచ్ ఐ వి ఎయిడ్స్ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం, హెచ్ ఐ వి /ఎయిడ్స్, లైంగిక వ్యాధులపై అవగాహనా పెంచుకుందాం, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం, బాధ్యతయితమైన యువ సమాజాన్ని కాపాడుదాం అంటూ అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని, ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి కాంపెయిన్ లో భాగంగా డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏం. దుర్గారావు దొర ముఖ్య అతిధిగా విచ్చేసి స్టానిక ఏరియా ఆసుపత్రి నుండి నిరహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించటం జరిగింది. ఈసందర్భంగా కోనసీమ జిల్లా అదనపు వైద్యాధికారి అయిన డాక్టర్ భారత లక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమలు అమలులో భాగంగా,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆగష్టు 12 నుండి అక్టోబర్ 12 వరకు 8 వారాలపాటు కోనసీమ జిల్లా వ్యాప్తంగా 160 గ్రామాలు పట్టణాలు లో ఉన్న హైరిస్క్ ఏరియాస్ లో ఉన్న, హాట్ స్పాట్స్,ఉన్నత పాఠశాలల్లో లేదా కళాశాలాలు యువతకు హెచ్ ఐ వి/ ఎయిడ్స్, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనర్దాలను గురించి అవగాహనా కార్యక్రమం లు నిర్వహించటం జరుగుతుందని,ఈ ఇంటెన్సిఫైడ్ ఐ సి కాంపెయిన్ అమలులో భాగంగా గ్రామాల్లో మిగిలిన డిపార్మెంట్స్ సహకారంతో పబ్లిక్ మీటింగ్స్, ర్యాలీస్, హౌస్ హెోల్డ్ విజిట్స్, కాలేజ్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్, స్కూల్ ఔట్రీచ్ ప్రోగ్రామ్స్ ఐ ఈ సి మెటీరియల్ పంపిణి చెయ్యటం మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించటం జరిగింది. అనంతరం ఏరియా హాస్పిటల్ నుండి నల్ల వంతెన వరకు ర్యాలీ నిర్వహించటం జరిగింది. ర్యాలీ లో స్లొగన్స్ దొర యువజన దినోత్సవం ప్రాముఖ్యత యువతను ఏకం చేయడం, సామాజిక, ఆర్థిక, అన్ని రకాల అభివృద్ధిలో వారి సహకారాన్ని గుర్తించి డ్రగ్స్ తీసుకోవడం వల్ల వచ్చే దుష్ పరిణామాలు తెలిజేయాలని, యువత ద్వారానే సమాజంలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనారోగ్యలు,ఆరోగ్య సమస్యలు తెలిజేయాలజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏరియా హాస్పిటల్ హెచ్ఐవి / ఎయిడ్స్ విభాగంలో పని చేస్తున్న సిబ్బంధితో పాటు స్టానిక ఎన్జీవో జనకల్యాణ్ విహన్, ఎల్ డబ్ల్యూ ల సహకారంతో ఏరియా ఆసుపత్రి నుండి నల్ల వంతెన మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కన్సుల్టేన్ట్ సైక్రియాటిక్ డాక్టర్ సౌమ్య, డాక్టర్ సాయిరాం,డిస్ ఆర్ సి కౌన్సిలర్ కవిత, ఏఆర్టీ డాక్టర్ డేటా ఆపరేటర్ సుమిత్ర, జంకళ్యాణ్ నుండి మేనేజర్ జి. శ్రీను, విహాన్ సిబ్బంది, లింక్ వర్కర్స్ సిబ్బంది మిరియం కాలేజ్ విద్యార్థులు పాల్గొనటం జరిగింది.

# మాట తప్పని నాయకుడు నారా చంద్రబాబు నాయుడు...





- నెల్లిపాకలో 100 ట్రాక్టర్లతో ర్యాలీ
- అన్నదాత సుఖీభవ కు రైతులు హర్షం

ఎటపాక, పెన్ పవర్, ఆగస్టు 12:ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో 100 ట్రాక్టర్లతో తెలుగుదేశం పార్టీ తెలుగు తమ్ముళ్లు నెల్లిపాక సెంటర్ నుంచి హైవే వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమం రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ల సూచనల మేరకు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కూటమి నాయకులు వెల్లడించారు, ఈ కార్యక్రమాన్ని ముందుగా నెల్లిపాక గ్రామంలో వంగేటి. సూర్యం ఇంటి ముందు ఉన్న దివంగత నేత తెలుగుదేశం పార్టీ స్థాపించిన మాజీ ముఖ్యమంత్రి నటసార్వభౌమ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, అనంతరం 100 ట్రాక్టర్లతో ర్యాలీ కార్యక్రమాన్ని జరుపుకున్నారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి అరకు పార్లమెంటరీ కార్యదర్శి మువ్వా . శ్రీను, వైస్ ఎంపీపీ దొంతు .మంగేశ్వరరావు సీనియర్ నాయకులు కిలారి. వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ మాచినేని. రాజేష్ ,పాటి.చలపతిలు మాట్లాడుతూ... రాష్ట్ర ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు అండగా ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెడుతూ రైతుల పక్షపాతిగా నిలుస్తున్నాడని అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించి సంవత్సరం కాలంలోనే రైతుకు 20వేల రూపాయలు తమ ఎకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు , ఆ మాటను నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు, మొదట విడతలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయల నగదును లబ్ధిదారులైన రైతుల అకౌంట్లోకి జమ చేయడం జరిగిందని అన్నారు, అనంతరం ఎటపాక మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ బాబు మాట్లాడుతూ...

గత ప్రభుత్వం చేయని అభివృద్ధి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిందని అన్నారు.సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా రైతన్నలకు సంవత్సరానికి ?20,000 ఇస్తామన్న మాట ప్రకారం ఆగస్టు రెండో తారీఖున మొదటి విడతగా రైతులు అకౌంట్లో కేంద్ర ప్రభుత్వం నుండి 2000, రాష్ట్ర ప్రభుత్వం నుండి 5000 కలిపి 7వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు,రానున్న కాలంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కూటమి ప్రభుత్వం చేస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కానూరు. బుల్లయ్య, బొల్లా .పుల్లయ్య, జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల. శ్రీకాంత్, తెలుగు యువత నాయకులు పాటి. సంపత్, ఐ టి డి పి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ ,ఎస్టీ సెల్ అధ్యక్షులు కనితి మధుబాబు, దొండపూడి రాంబాబు, గుప్తా వెంకన్న ,ఏపూరి వెంకన్న, యూనిట్ ఇన్చార్జి ఏలూరు వెంకన్న, బాచినేని మల్లేశ్వరరావు, పాలమడుగు నాగేశ్వరరావు, ఏలూరు వెంకన్న, ఎటపాక సర్పంచ్ వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షుడు ముత్యం సురేష్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరు సతీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు పేరాల వెంకన్న, భూత్ ఇన్చార్జి దానిశెట్టి సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణ, సెక్రటరీ గుండెల నరేష్ ,ఎటపాక గ్రామ కమిటీ అధ్యక్షులు సరిహద్దు వెంకన్న, బూత్ కమిటీ ఇన్చార్జిలు ఏలూరి రవీంద్రనాథ్ ఠాగూర్, మాగంటి సాయి, లక్ష్మీపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండేటి రమేష్, పసుపులేటి రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు..



# వాడపల్లిలో స్వాతంత్ర్య సమరయోధుల స్థూపానికి కృతజ్ఞతాంజలి





**ఆత్రేయపురం,పెన్ పవర్ ఆగస్టు 12:**కోనసీమ గుండె చప్పుడు వినిపించేలా, వాడపల్లి గ్రామం లో మంగళవారం స్వాతంత్ర్య స్ఫూర్తి మారు మోగింది. దేశమాత స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల త్యాగ గాథలను తరతరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా నిర్వహించాలని ప్రధాని నరేంద్ర మోది పిలుపుతో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ 'హర్ ఘర్ తిరంగా' వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

మధ్యాహ్నం 3 గంటలకు మండల అధ్యక్షుడు యు. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కోనసీమ తిరుమలగా పిలువబడే వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలోని స్వాతంత్ర్య సమరయోధుల స్థూపం వద్ద శుభ్రతా కార్యక్రమం చేపట్టారు. స్థూపం చుట్టూ పరిసరాలను శుభ్రపరుస్తూ, గులాబీ పూలతో అలంకరించగా, ఆ పూల సువాసనలో త్యాగ వీరుల ఆత్మస్ఫూర్తి దృశ్యమై నిలిచింది.

తరువాత మౌనప్రార్థనతో అమర వీరులను స్మరించగా, అక్కడి వాతావరణం గంభీరతతో నిండిపోయింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ – "1931 ఏకాదశి రోజున స్వామివారి కల్యాణోత్సవంలో రథోత్సవాన్ని స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రారంభించారు. రథంపై మహాత్మా గాంధీ చిత్రం, జాతీయ పతాకం ఉంచినందుకు బ్రిటిష్ సిపాయిలు ఆపేందుకు ప్రయత్నించారు. కానీ గ్రామస్తులు, భక్తులు వెనకడుగు వేయకుండా పోరాడారు. ఆ ధైర్యానికి ప్రతిఫలంగా కాల్పులు జరిగి పలువురు అమరులయ్యారు. ఈ నేల తడిసిన రక్తం మనకు ఈరోజు శ్వాసిస్తున్న స్వేచ్ఛ" అని హృదయపూర్వకంగా గుర్తుచేశారు.

ఈ వేడుకలో గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు పడాల నాగేశ్వరరావు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ అల్లు భాస్కరరావు, యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి, ఓబీసీ మోర్చ కన్వీనర్ గూడవల్లి రాంబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సిస్ట కుటుంబరావు, మండల ప్రధాన కార్యదర్శి తాడాల సుబ్రహ్మణ్యం, సహకార బ్యాంక్ బోర్డు డైరెక్టర్ కామేశ్వర శాస్త్రి, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి, జిల్లాజోన్ స్థాయి సబ్ బాల్ బాడ్మింటన్ పోటీలకు పుల్లేటికుర్రు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక




**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు 12:**రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బాడ్మింటన్ పోటీలకు పుల్లేటికుర్రు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని రోళ్ల లోకిక సంగీ కీర్తి, జోనల్ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం అక్కల వెంకట్రావు తెలిపారు. స్థానిక హైస్కూల్లో క్రీడాకారులను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఈ నెల 11న జరిగిన జిల్లా స్థాయి అండర్ 22 విభాగంలో పాల్గొని ప్రతిభ కనబరిచారన్నారు.

ఈ నెల 29న ప్రకాశం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో లోకిక సంగీతకీర్తి పాల్గోనుందన్నారు. అలాగే 5 జిల్లాలకు సంబంధించి జోనల్ స్థాయి పోటీలకు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి ఖోఖో బాలురు విభాగంలో మర్రి తేజశ్వ, యల్లా కార్తికేయ, బాలికలు విభాగంలో చిట్టూరి వైష్ణవి, మోర్త లాస్య, మామిడిశెట్టి తేజశ్రీదుర్గాశ్రీ, 400 మీటర్ల రన్నింగ్ చీకురుమిల్లి హర్షవర్ధన్ లు ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడంలో తర్ఫీదునిచ్చిన పీడీలు అందె సూర్యనారాయణ, దొమ్మేటి ఉదయ భాస్కర్ లను, విద్యార్థులను సర్పంచ్ జల్లి బాలరాజు, ఎస్ఎంసీ చైర్మన్, ఎంపీటీసీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకై

# ప్లాస్టిక్ వాడకం నివారిద్దాం..







**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు12:**పర్యావరణ పరిక్షణ ప్రతీ ఒక్కరి భాధ్యత అని ప్లాస్టిక్ నిషేదించడంలో భాగంగా ఇరువురు దాతల సహాకారంతో వెయ్యి గుడ్డ సంచులను ఇసుకపూడి పంచాయతీ పరిధిలో పంపిణీ చేయనున్నట్లు డిప్యూటీ ఎంపీడీఓ కె.శ్రీనివాస్, సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబూ రావులు తెలిపారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా ఈ బ్యాగ్ లను మంగళవారం ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన పెదిరెడ్డి వెంకటేశ్వరరావు 800 సంచులు, మునుకుట్ల రాముడు కుటుంబ సభ్యులు 200 సంచులు గ్రామస్తులకు–ఇవ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ, కొర్లపాటి గోపి, కొర్లపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# వాడపల్లి దివ్య క్షేత్రంలో ఆధునీకరణ పనులు వేగవంతం






**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 12:**కోనసీమ తిరుమల వాడపల్లి దివ్య క్షేత్రంలో ఆధునీకరణ పనులు వేగంగా సాగుతున్నాయి. శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధానంలో తూర్పు, ఉత్తర, దక్షిణ ద్వారాలు, ఆల్వార్ సన్నిధి నవీకరణలో భాగంగా మంగళవారం ప్రత్యేక వైభవం నెలకొంది. ఈ సందర్భంగా శ్రీ భగవద్రామానుజులు, పరివార ఆళ్వార్ల కళా ప్రకర్షణ, మహా శాంతి హెూమ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడినట్లు దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. ఆలయ ప్రాంగణం ఈ సందర్భంగా మంత్రోచ్చారణలతో మార్మోగి, భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. భవనాల సుందరీకరణ, ద్వారాల శిల్పకళా నైపుణ్యం, ఆల్వార్ సన్నిధి పునరుద్ధరణతో వాడపల్లి ఆలయం మరింత వైభవోపేతంగా తీర్చిదిద్దబడుతుందని ఆయన తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు.

# అసంతృప్తి గా ఉన్న తహశీల్దారు భవనాన్ని పరిశీలించి న అధికారులు



**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు 12:**స్థానిక పశువుల మార్కెట్ వద్ద అంసంపూర్తిగా నిలిచిపోయిన తహసీల్దార్ భవనాన్ని పంచాయతీ రాజ్ అధికారులు మంగళవారం ఈఓ పి.రామకృష్ణ, డీఈలు చంద్రశేఖర్, ఎ.రాంబాబులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భవన నిర్మాణ స్థితిగతులను పరిశీలించేందుకు వచ్చామన్నారు. అనంతరం నివేదికను కలెక్టర్ కు అందజేస్తామన్నారు. త్వరలో కలెక్టర్ భవనాన్ని పరిశీలించనున్నారన్నారు. వీరితో పాటు డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# మహిళలకు శక్తి యాప్ డౌన్లోడ్ తప్పనిసరి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,ఆగస్టు 12 :** మహిళలకు నిత్యం అందుబాటులో ఉండే శక్తి యాప్ డౌన్లోడ్ తప్పనిసరిగా చేపించాలని జీలుగుమిల్లి ఎస్ఐ వి క్రాంత్ కుమార్ సూచించారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసుల తో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా శక్తి యాప్ గురించి గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారికి రక్షణ కల్పించాలని తెలిపారు.

# జీలుగుమిల్లిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**జీలుగుమిల్లి, పెన్ను పవర్ ,ఆగస్టు 12:**స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలలో భాగంగా 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగరవేయాలని ఏలూరు జిల్లా బిజెపి కార్యదర్శి చాత్రాతి ప్రసాదు సూచించారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి జగదాంబ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి ప్రసాదు, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ భీమిరెడ్డి ప్రసాద్ రెడ్డి, సోమిరెడ్డి ,రామకృష్ణ, పసుపులేటి కృష్ణమోహన్, కేతి రెడ్డి నెహ్రూ రెడ్డి ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ...



**అడ్డతీగల ,పెన్ పవర్ ,ఆగస్టు12:** నులిపురుగుల నివారణ పైఅడ్డతీగల హాస్పిటల్ లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమం లో డాక్టర్ శ్రీ హర్ష పీడియాట్రిషన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ని సంవత్సరన్నర పిల్లలనుంచి ప్రతి ఆరు నెలలకి ఒకసారి వేసుకోవచ్చని అన్నారు. చిన్నపిల్లలు అయితే 200 ఎంజి పెద్దవాళ్లయితే 400 ఎంజి వేసుకోవచ్చు అని తెలిపారు. ఈ

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ పండ. సతీష్ మాట్లాడుతూ ముఖ్యంగా చిన్నపిల్లలులో ఎక్కువ గా కనిపించడం జరుగుతుందని అలాగే మన దేశంలో 22 కోట్ల మంది బాధపడుతున్నరు అని, గణంకా లు చెబుతున్నాయి అని అన్నారు. ఎక్కువ ప్రమాదం కానప్పటికి శరీరంలో వాటి సంఖ్య పెరిగితే ప్రమాదం గా గుర్తించవచన్నారు.

అలాగే వామ్ ఇన్ఫెక్షన్స్, ఇన్ఫ్లుషన్స్ మనకు కనబడుతుంటాయి, చిన్న పిల్లల్లో దద్దుర్లు,రక్తం తగ్గుఉండడం ఎనీమియా అంటారని, పేగుల్లో రక్తాన్ని కూడా తినేస్తూ ఉంటుంది అని, అలాగే నెమ్మదిగా రక్తహీనత వస్తుంటుంది అని కొంతమందిలో అయితే శరీరంపై దురదలు రావడం, గ్రోత్ రేటాడియేషన్ అంటే పిల్లలు ఎదగలేరు ఆకలి ఉండదు, కడుపులో నొప్పి, అస్తమా, ఇలాంటి లక్షణాలు కనబడుతుంటాయని అన్నారు. అలాగే పచ్చ గడ్డిపై చెప్పులు లేకుండా నడవడం,చేతులు శుభ్రంగా కడుక్కోకుండా తినడం,ఎక్కడ పడితే అక్కడ నీరు తాగడం,పరిశుభ్రంగా కడగని కూరగాయలను పచ్చిగా తినడం,పరిశుభ్రంగా లేని నీటిలో ఈత కొట్టడం,పెంపుడు జంతువులు కారణంగా కూడా నులిపురుగులు సమస్య వస్తుంది అని ముఖ్యంగా ఇవి మూడు రకాలుగా ఉంటాయి. 1.రౌండ్ వార్మ్ 2.టేపు వార్మ్ 3.హుక్ వార్మ్ అని చెప్పారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ నారే .వాసు మాట్లాడుతూ వచ్చిన పేషెంట్స్ కి ఆరోగ్యం పట్ల అవగాహనా కార్యక్రమంలు ఎప్పటికి అప్పుడు మన హాస్పిటల్ లో జరుగుఉంటాయి అని, చెప్పిన విషయాలును అందరు శ్రద్ధ గా పాటిస్తే మీ ఆరోగ్యం మీ చేతులతో ఉంటోంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ డాక్టర్స్, స్టాఫ్,ఇతరులు పాల్గొన్నారు.



# జగ్గంపేట సి.హెచ్.సిలో అరుదైన వైద్యం

- బాలుడి ప్రాణాలు కాపాడిన వైద్యులు

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 12:** గండేపల్లి మండలం జడ్.రాగంపేట గ్రామ శివారున నూతనంగా నిర్మించిన జగ్గంపేట సి హెచ్ సి లో మంగళవారం వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి బాలుడి ప్రాణాలు కాపాడారు. జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన గొర్రెల మావుళ్ళు అబ్బాయి గొర్రెల సాత్విక్ మేడ మీద ఆడుకుంటూ కాలుజారి ప్రమాదవశాత్తు స్లాబు ఊస మీద పడిపోయాడు. ఊస కుడి బీజంలోనికి చొచ్చుకునిపోయి కుడి బీజానికి తీవ్ర గాయం అయింది. అత్యవసరంగా జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తీసుకునిరాగా డాక్టర్ టి.ప్రణీత్, డాక్టర్ పి.వినూష ఆధ్వర్యంలో బాలుడికి వరిబీజం తొలిగించకుండా అత్యవసర శస్త్ర చికిత్స జరిపి పొట్టభాగం వరకు ఉన్న ఇన్ఫెక్షన్ ను తొలిగించి బాలుడి ప్రాణాపాయాలు కాపాడారు. దీంతో తల్లిదండ్రులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ నులిపురుగుల దినోత్సవం




- 1-19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగుల నిర్మూలనే లక్ష్యం

**అమలాపురం రన్ పవర్ ఆగస్టు 12:** పిల్లలలో వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక, మానసిక ఎదుగుదల లోపం వంటి సమస్యలను నివారించడం జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమ ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గా రావు దొర అన్నారు. స్థానిక కొమనాపల్లి జవహర్ లాల్ నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి విద్యార్థుల చేత మ్రింగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులి పురుగుల దినోత్సవం కార్య క్రమాన్ని భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, ఆగస్టు నెలల్లో రెండుసార్లు నిర్వహిస్తోదన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం 1 నుండి 19 సంవత్సరా ల వయస్సు గల పిల్లలలో నులి పురుగులను నిర్మూ లించడమే లక్ష్యంగా, ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య విద్యాశాఖలు సంయుక్తంగా ఇతర ప్రభుత్వ విభాగాలు కలిసి సమన్వయంతో ఈ కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాలలు ప్రభుత్వ, ప్రైవేటు అంగన్వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలలు ఇతర విద్యా సంస్థల ద్వారా మాత్రలు పంపిణీ చేశారన్నారు. 1నుండి 19 సంవత్సరాల మధ్య వయ స్సు ఉన్న పిల్లలందరికీ అల్బెం డజోల్ మాత్రలు ఉచితంగా అం దించి మ్రింగించారన్నారు. 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను పొడి చేసి నీటిలో కలిపి ఇచ్చారన్నారు. 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక పూర్తి మాత్రను నమిలి లేదా చప్పరించి వేసుకోమని ఇచ్చామన్నారు. మాత్రలు వేసుకోలేని పిల్లల కోసం కొన్ని రోజుల తర్వాత మాప్-అప్ డే ఏర్పాటు చేశామన్నారు. ఆ రోజు మిగిలిపోయిన పిల్లలకు మాత్రలు పంపిణీ చేస్తారన్నారుఈ కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల వల్ల కలిగే నష్టాలు, పరిశుభ్రత ప్రాముఖ్యత గురించి అవ గాహన కల్పించడం జరిగిందన్నారు. భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగిం చిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, గోళ్లు కత్తిరించు కోవడం. చెప్పులు ధరించ డం శు భ్రమైన నీటిని తాగడం. పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవడం. నులి పురుగుల వల్ల పిల్లలలో వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక, మానసిక ఎదుగుదల లోపం వంటి సమస్యలను నివారించడంలో ఈ కార్యక్రమం ప్రధాన భూమిక పోషిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ మల్లేశ్వరి డాక్టర్ సుమలత ఉపాధ్యా యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పి హెచ్ సి లో 92 శాతం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ.





**కపిలేశ్వరపురం పెన్ పవర్ ఆగస్టు 12 .**జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమములో భాగముగా మండల పరిధి అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులచే మంగళవారం నులిపురుగుల నివారణ నిమిత్తం ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరిగినది. 1-19 సం. వయస్సు పిల్లల లక్ష్యం 3865 కాగా అందు 3528 మంది పిల్లలకు మాత్రలను మింగించి 91.3% లక్ష్యం సాధించడం అయ్యిందని, ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులకు, గ్రామ పెద్దలకు, ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడి

ఈ కార్యక్రమంలో చేతులు పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కలిగించారు.

అంగర హై స్కూల్ నందు అంగర గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు చేతుల మీదుగా నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ పి.ఎస్.ఎస్.డి రత్నకుమారి, ఎంపీహెచ్ఇఓ-జె మల్లికార్జునుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ - బి రామారావు, హెల్త్ విజిటర్ - టీ మేరీ మణి, హెల్త్ సూపర్వైజర్ - ఎం నాని బాబు, హెల్త్ అసిస్టెంట్ వెన్నేటి వెంకటేశ్వర్లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో హర్ ఘర్ తిరంగా వేడుకలు




**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 12 :** ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జగ్గంపేటలో బిజెపి కాకినాడ జిల్లా కార్యదర్శి, జగ్గంపేట ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్నారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గంపేట సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. బిజెపి ఇన్చార్జి కృష్ణ వర్మ విలేకరులతో మాట్లాడుతూ ప్రజలంతా దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, బిజెపి మండల అధ్యక్షుడు పల్లా రాము, కోన సురేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నులు పురుగు నిర్మూలన మాత్రలు పంపిణీ



**అమలాపురం రూరల్ పెన్ పవర్ ఆగస్టు 12 :**జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవంలో భాగంగా పేరి రామేశ్వర శర్మ ,బాసిన గంగరాజు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల దంగేటి వారి పాలెం లో ఉన్న ఎంపీపీ స్కూల్, కృష్ణవేణి ప్రైమరీ స్కూల్ బండారులంక నందు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు చే విద్యార్థులకు ఆల్బెండజోల్ ట్యాబ్లెట్ల పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో చింతా శంకరమూర్తి,పిచ్చిక శ్యామ్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ వెంకట బాల,ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుమిల్లిలో స్వామిత్వ సర్వే అవగాహన సమావేశం...



**కపిలేశ్వరపురం పెన్ పవర్ ఆగస్టు 12:**కపిలేశ్వరపురం: మండలంలోని కోరుమిల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో స్వామిత్వ సర్వే పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఈఓ పీఆర్డీ రాయుడు మోహన్ మాట్లాడుతూ స్వామిత్వ సర్వే నిర్వహణ విధానాన్ని వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి దస్తావేజులు, పట్టాల నకళ్లు సేకరించి, ఆస్తి పరిమాణాలకు అనుగుణంగా కొలతలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం 75 ఇళ్ల కొలతలు పూర్తి చేసి, సర్వేను త్వరితగతిన ముగించాలని కోరారు. జిల్లాలో మొత్తం 28 పంచాయతీలు ఈ సర్వే కోసం ఎంపికయ్యాయని, ఆగస్టు 1 నుండి ప్రారంభమైన ఈ ప్రక్రియ అక్టోబర్ నెలాఖరు నాటికి పూర్తవుతుందని తెలిపారు. సర్వే పనులు జేసీ పర్యవేక్షణలో జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, కార్యదర్శి కామేశ్వరరావు, సర్వేయర్ ప్రశాంత్, డిజిటల్ అసిస్టెంట్ గోపిచందు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కూటమి

**-అన్నదాత ఖాతాలో 7 వేలు జమ**



**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 12.**సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ మొదటి విడత నిధులను విడుదల చేసి అన్నదాత ఖాతాలో 7 వేలు జమ చేసి రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని రైతులు ఆనందంతో కాచవరం గ్రామం నుండి ట్రాక్టర్లతో ర్యాలీగా పోచవరం,పోచవరం కాలనీ దూగుట్ట,కుళ్లపాడు గ్రామాల మీదుగా నర్సింగపేట గ్రామం వరకు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి ప్రజల మనసుల్లో నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటీ చైర్మన్ తోటకూర వెంకటేశ్వరరావు,గడ్డిపాటి ప్రసాద్,టిడిపి క్లస్టర్ ఇన్చార్జి కొక్కిరేణి ఆదినారాయణ, గడేసుల సత్యనారాయణ, చదలవాడ శివ కృష్ణ, నాయకులు తోటకూర వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు సదస్సులో పంటలపై రైతులకు మెలుకువలు




**-అవగాహన కల్పించిన సిహెచ్ దేవి**

**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 12.**రైతు సదస్సు కార్యక్రమాన్ని మండలంలోని శబరి కొత్తగూడెం గ్రామం నందు సర్పంచ్ కట్టం లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి సిహెచ్ దేవి మాట్లాడుతూ వరి పంటపై మెరుగైన పద్ధతులు, మెలుకువలు వరి సాగు రైతులకు వివరించారు. మరియు వరి పంట కు 646 రూ ఎకరాకు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని రైతులకు సూచించారు. గ్రామంలోని రైతులకు యంత్ర పరికరాల సర్వే గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామం లోని రైతులు మరియు ఉద్యాన సహాయకులు ఎం ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం










- సూపర్ సిక్స్ - సూపర్ హిట్
- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు12:**సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే కూటమి ధ్యేయం. రైతులు లేకపోతే ప్రభుత్వం లేదు, జీవనం లేదు. రాష్ట్ర అభివృద్ధి అన్నదాత సంతోషంతోనే సాధ్యమవుతుంది అని అన్నదాతకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుమదని

పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు.

అన్నదాత సుఖీభవ%-% పీఎం కిసాన్ పథకాల కింద రైతులకు మొదటి విడతగా రూ. 7వేలు నిధులను

రైతుల ఖాతాల్లో

రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను జమ చేయడంతో,ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాత%ా% సుఖీభవ అంటూ రైతుల నినాదాలతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో మంగళవారం రైతు సంబర సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ %-% పీఎం కిసాన్ పథకం ద్వారా 23వేల 727 మంది రైతుల ఖాతాల్లో రూ.16.31 కోట్ల రూపాయలు నేరుగా జమ చేయబడ్డాయని రైతులలో ఆనందోత్సాహం నెలకొందని అన్నారు.

అన్నదాతకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా దీని ద్వారా మొత్తం 23 వేల 727 మంది రైతుల ఖాతాల్లో రూ. 16.31 కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేయబడ్డాయన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో రైతులు అప్పుల బారిన పడకుండా ధైర్యంగా సాగు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ట్రాక్టరు నడిపి రైతులకు మరింత ఉత్సాహం నిచ్చారు.

ఈ సందర్భంగా రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ పరిశీలకు షేక్ సుభాన్, శిరిగినీడి వెంకటేశ్వరరావు, దాసరి వెంకట సత్యనారాయణ, మోకా ఆనందసాగర్, జాలెం శ్రీ నివాసరావు, చిట్టూరి శ్రీ నివాస్, గూడాల ఫణి, మద్దాల సుబ్బారావు, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, దొమ్మేటి సాయికృష్ణ, మొల్లేటి శ్రీ నివాస్, మద్దాల చంటి, సయ్యపరాజు సత్తిబాబురాజు, కల్లేపల్లి సుబ్బరాజు, గంగుమళ్ళ వీరభద్రరావు, అరిగెల బలరామమూర్తి, అరిగెల సూరిబాబు, రవణం రాము,

కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు ఎంతగానో దోహదం.





**-ఎంపీపీ తోట రవి.**

**కిర్లంపూడి, పెన్ పవర్,ఆగష్టు 12 :**నులిపురుగుల నివారణకు ఆల్బండజోల్ మాత్రలు ఎంతగానో దోహదపడతాయని కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తోట రవి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇది తోట రవి చేతుల మీదుగా ఎన్ డి డి పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్తు పాఠశాలలో విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలను మింగించడమే కాకుండా, ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల ఉపయోగాలను ఎంపీపీ తోట రవి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాంబాబు నాయక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నులిపురుగుల మాత్రలు 19 సంవత్సరాల లోపు పిల్లలు విధిగా వేసుకోవాలని సూచించడమే కాకుండా, నులిపురుగులు మాత్రలు వేచుకోవడం వల్ల రక్తహీనత తగ్గడమే కాకుండా, పిల్లల ఆరోగ్యం మెరుగుపడి, చదువుపై పిల్లలకు ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గెద్దనాపల్లి, వీరవరం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అభిషేక్, డాక్టర్ స్వాతి, కిర్లంపూడి సొసైటీ ఛైర్మన్ కుర్ల చిన్నబాబు, టిడిపి నాయకులు కాళ్ల వెంకటేష్, గుడాల రాంబాబు,గొల్లపల్లి సూరిబాబు, పలువురు వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.తొలుత స్థానిక ఎంపిపి కార్యాలయంలో కిర్లంపూడి, వీరవరం, గెద్దనాపల్లి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపీపీ తోట రవి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శనీయం రంగనాథన్ జీవితం



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 12 :** గ్రంథాలయ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మహోన్నతుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ అని, ఆయన జీవితం ఆదర్శనీయమని గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అన్నారు. గ్రంథాలయ శాస్త్ర పంచ సూత్రాల రూపకర్త ఎస్ఆర్ రంగనాథన్ 133వ జయంతి వేడుకలు పట్టణ పరిధిలోని స్థానిక ప్రథమశ్రేణీ శాఖా గ్రంథాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథన్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు మాట్లాడుతూ గ్రంథాలయ శాస్త్రపిత ఎస్.ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా గ్రంథ పాలకుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధి, నిర్వహణ, పఠనం ప్రాధాన్యత కోసం అనేక పుస్తకాల్ని రంగనాథన్ రచించారని అన్నారు. పుస్తక పఠనం ద్వారానే పూర్తి విజ్ఞానం సాధ్యమవుతుందని నమ్మిన గొప్ప వ్యక్తి రంగనాథన్ అని, సమాజ అభివృద్ధికి, ప్రజల విజ్ఞానానికి లైబ్రరీలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధికి ఎస్.ఆర్ రంగనాథన్ చేసిన కృషికి భారత ప్రభుత్వం 1957లో పద్మశ్రీ బిరుదుతో సత్కరించిందని, 1965లో గ్రంథాలయ శాస్త్ర జాతీయ పరిశోధనాచార్యునిగా నియమించి గౌరవించిందన్నారు. అంతకంటే ముందు బ్రిటీష్ పాలనలోనే రంగనాథన్‌కు రావు సాహెబ్ బిరుదుతో 1935లో సత్కరించిందని, వీటితో పాటు రంగనాథన్ గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధికి చేసిన కృషిని గుర్తిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక ప్రశంసలు, అవార్డులు అందుకున్నారన్నారు. ప్రతీ పాఠకుడు సులభంగా గ్రంథాలయంలో గల పుస్తకం తీసుకోవడానికి గ్రంథాలయ సేవలు ఎక్కువగా పాఠకులకు అందించడానికి ఆయన రూపొందించిన గ్రంథాలయ పంచ సూత్రాలు ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, ఎస్. చిరంజీవి, కె. దుర్గాప్రసాద్. జి. శివకృష్ణ, వి.సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురు వ్యక్తుల నుంచి నాకు ప్రాణహాని ఉంది

- సొంతవారని నమ్మితే నట్టేట ముంచాలని చూస్తారా?
- మీడియా సమావేశంలో రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆవేదన



**గోకవరం, పెన్ పవర్,ఆగష్టు 12:** సొంతవారు, సన్నిహితులని నమ్మి చేరదీస్తే నన్నే నట్టేట ముంచాలని చూస్తున్నారని, గతంలో నా సంస్థలో పనిచేసిన కొంతమంది వ్యక్తుల నుండి నాకు ప్రాణహాని ఉందని, సొంత డబ్బులతో కొనుగోలు చేసిన వాహనాలను నా నుంచి లాక్కున్నారని, విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను గోకవరం కొత్తగా వచ్చి విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన సంస్థను గత మూడేళ్ల క్రితం స్థాపించడం జరిగిందన్నారు. అప్పుడు పైన పేర్కొన్న ఐదుగురు ,బంధువులు, సన్నిహితులు నా సంస్థలో నాతో కలిసి నడవడం జరిగిందన్నారు.వారిలో ఐదుగురు వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడతారని తెలియక నా సంస్థలో చేర్చుకోవడం జరిగిందన్నారు. రానురాను వారిలో ఒకరు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని తెలిసి అతనిని బయటకు పంపించడం జరిగిందన్నారు. అప్పటినుంచి వారితో విభేదాలు మొదలయ్యాయని అన్నారు. వారితో పాటు మిగతావారి ఒకొక్కరి నిజ స్వరూపాలు బయటపడిపోవడంతో వారే సంస్థ నుంచి బయటికి వెళ్లిపోవడం జరిగిందన్నారు. నా సొంత డబ్బులతో మా మహిళా సిబ్బందికి పలు వాహనాలు కొని అప్పట్లో నాతో కలిసి పని చేసిన వారు, వారి బంధువుల పేర్ల మీద రిజిస్ట్రేషన్స్ చేయించడం జరిగిందన్నారు. నా సొంత డబ్బులతో వాహనాలు కొన్నప్పటికీ అవి మావి అంటూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఎస్సై పవన్ కుమార్ మాకు విషయం తెలపడంతో మేము చట్టానికి గౌరవించి, రెండు కియా కార్లు, ఒక జీపు, ఏడు ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్లో అప్పజెప్పడం జరిగిందన్నారు. ఇది చాలా బాధాకర విషయం అని, ఎంతో బాధతో వాటిని వారికి అప్ప చెప్పడం జరిగిందన్నారు.బంధువులు సన్నిహితులని నమ్మి నా సంస్థలో చేర్చుకుంటే నమ్మకద్రోహానికి పాల్పడ్డారని, నాకు స్థలాలమ్మి వాటిలో కోట్లల్లో డబ్బులు తిన్నారన్నారని ఆరోపించారు. దేవిచౌక్ అమ్మవారి రథం కోసం ఒక వ్యక్తికి 15 లక్షల రూపాయలు ఇస్తే వాటిని సొంత వ్యాపారానికి వాడుకున్నాడని, ఆ విషయం దేవిచౌక్ కమిటీ సభ్యులకు తెలియడంతో వారు అతనిని నిలదీయడంతో సొంత వ్యాపారానికి వాడుకున్నానని ఒప్పుకొని, వ్యాపారంలో లక్ష రూపాయలు లాభం వచ్చిందని, 50 వేల రూపాయల అమ్మవారికి ఇస్తున్నానని చెప్పి, అనంతరం తిరిగి ఇవ్వడం జరిగిందన్నారు. దీనివల్ల రథం తయారీ ఆలస్యం అయిందని తెలిపారు. ఇప్పుడు మరల గతంలో నాతో పని చేసిన వ్యక్తులు డబ్బు కోసం నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓ దినపత్రికలో పనిచేసే వ్యక్తికి డబ్బులు ఇచ్చి తప్పుడు కథనాలు రాయిస్తు నన్ను మానసికంగా కృంగదీయాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఆ తప్పుడు వార్తలను మరో వ్యక్తి చేత వాట్సాప్ గ్రూప్లో పాటు పలు గ్రూపుల్లో షేర్ చేయించారని, ఈ విషయం మాకు ప్రత్యక్షంగా గ్రూపులో బయటపడిందన్నారు. ఈ విషయం ఎస్ఐ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

అలాగే పై పేర్కొన ఐదుగురు వ్యక్తుల నుంచి నుంచి నాకు ప్రాణహాని ఉందని దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, అచ్చారావు, పసల గణేష్, దేశాల నరేష్, ధార శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగులను నిర్మోలిద్దం- ఆరోగ్యంగా జీవిదాం: ఏజిహెచ్ఎస్ కేఎన్.పురం





**ఎటపాక ,పెన్ పవర్, ఆగష్టు 12 :**ఎటపాక మండల పరిధిలోని ఆశ్రమ బాలుర వసతి గృహంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని కొత్తూర నారాయణ పురం గ్రామంలో నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విష్ణు ప్రియ, సర్పంచ్ అలివేలు ఆధ్వర్యంలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి పంచాయతీ సచివాలయ ఆరోగ్యం కార్యకర్తలతో కలిసి విద్యార్థులతో మాత్రలను మింగించారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ విష్ణు ప్రియ మాట్లాడుతూ... మనం శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలి అంటే విద్యార్థులు అందరు అల్బేండజోల్ 400 మి. గ్రా. మాత్రలు ఖచ్చితంగా వేసుకోవాలని, అలాగే నులిపురుగులు సోకిన విద్యార్థులలో రక్త హీనత, పోషకాలు, ఆకలి మందగించడం,నీరసం మరియు ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు విరోచనాలు వంటి వివిధ రకాల ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారనీ తెలిపారు, డీ వార్మింగ్ మాత్రలు వేసుకోవడం వలన బాలలలో శారీరక, మానసిక అభివృద్ధి, చదువు పై ఏకాగ్రతను ,నేర్చుకొనే సామర్థ్యాన్ని, పనిచేయగలిగే సామర్థ్యాన్నీ కూడ పెంచవచ్చు అని, అందుకే ఏదైనా తినకముందు, తిన్న తర్వాత, మరుగుదొడ్డి వాడిన తరువాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్య వాణి,భారతి,సమ్మక్క,సీతయ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మలకపల్లి పి.హెచ్.సి పరిధిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 12:**మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మలకపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు వైద్యాధికారి డా.పి.అన్నపూర్ణ ఆధ్వర్యంలో మలకపల్లి ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు పిల్లలకు మాత్రలు మ్రింగించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఈరోజు మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాలలోని 98 శాతం మంది పిల్లలకు మాత్రలు మ్రింగించడం జరిగిందని తెలిపారు. మిగిలిన వారికి ఈ నెల 20వ తేదీన జరిగే మాప్ అప్ రౌండ్ నందు మ్రింగించడం జరుగుతుందని, కనుక తల్లిదండ్రులు మీ పిల్లలందరు మాత్రలు వేసుకునెలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటింగ్ అధికారి శ్రీకాంత్, కొవ్వూరు డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖధికారి జె.సంధ్య మలకపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్, రవీంద్ర భారతి స్కూల్ లను సందర్శించి, కార్యక్రమం జరిగే విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.ఎస్.ధర్మరాజు, డా.పి.సుచందన, ఎమ్.పి.హెచ్.ఈ.ఓ ఎస్.రమేష్, హెల్త్ సూపర్ వైజర్ బి.కృపావరం, ఇతర ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గంగవరంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ





**గంగవరం, పెన్ పవర్, ఆగష్టు 12:** మండల కేంద్రమైన గంగవరంలో మంగళవారం బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. బిజెపి కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షురాలు పుట్టపల్లి నీలాలమ్మ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంపచోడవరం నియోజకవర్గం కన్వీనర్ ఇక బుల్లి కొండలు దొర హాజరైన ఆయన మాట్లాడుతూ ఆగష్టు 10 నుండి 12వ తారీకు వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు, అదేవిధంగా 13 నుండి 15 తారీకు వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురు వేయాలన్నారు .స్వతంత్ర సమరయోధులు త్యాగాలు గురించి విద్యార్థులకు వివరించారు గవర్నమెంట్ జూనియర్ కళాశాల ,ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులు వై జంక్షన్ కూడలి వద్ద భారత్ మాతాకీ జై మాతరం మాతరం వందేమాతరం అని నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

బిజెపి గిరిజన మోర్చా జిల్లాప్రధానకార్యదర్శి కుంజం వెంకటేశ్వర్లు, మండలప్రధానకార్యదర్శి బోయిన అబ్బాయిరెడ్డి, నరమాల శ్రీను, శారపు పాపారావు, శారపు పావని, బీజేవైఎం మండల అధ్యక్షులు కుంజం రమేష్, కత్రం వెంకటేశ్వర్లు, వనవాసి కళ్యాణ ఆశ్రమం ప్రతినిధులు రామకృష్ణ, మడకం శ్రీను, సుధా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా అభియాన్ బైక్ ర్యాలీ





- సిఆర్పిఎఫ్ 212 , 141 బెటాలియన్ల ఆధ్వర్యంలో
- కార్యక్రమంలో పాల్గొన్న 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ

**ఎటపాక, పెన్ పవర్, ఆగస్టు 12** :భారత జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని , జాతీయ సమైక్యతను చాటాలని సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ పిలుపునిచ్చారు. ముందుగా మంగళవారం ఎటపాక తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది , విద్యార్థులు , సిఆర్పిఎఫ్ జవాన్లతో హర్ ఘర్ తిరంగా అభియాన్ ర్యాలీని బెటాలియన్ క్యాంపు నుండి ఆయన ప్రారంభించి పోలీస్ స్టేషన్ మీదుగా ఎటపాక ప్రధాన కూడలి వరకు వందేమాతరం అంటూ నినాదాలతో హోరెత్తించి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీ ప్రారంభించగా భద్రాచలం బ్రిడ్జి సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆజాద్ కా అమృత్ మహోత్సవ్" లో భాగంగా హార్ ఘర్ తిరంగా అనే కార్యక్రమం గత మూడు ఏళ్ళుగా నిర్విరామంగా జరుపుతున్న సంగతి విదితమే. అలాంటి మహోన్నతమైన కార్యక్రమాన్ని ఎటపాక మండలంలో ప్రారంభించి భద్రాచలం వరకు దేశభక్తిని చాటాలనే ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దీని ద్వారా ప్రతి పౌరుడిలో దేశం పట్ల ప్రేమ, గౌరవం, దేశభక్తి భావనలను పెంపొందించాలన్నారు. జాతీయ జెండాతో మనకున్న సంబంధాన్ని కేవలం అధికారిక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం చేయకుండా, దానిని వ్యక్తిగతమైన , హృదయ పూర్వకమైన అనుబంధంగా మార్చుకోవాలన్నారు. ఇందులో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ పర్యవేక్షణలో ఈ బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని 212 , 141 సిఆర్పిఎఫ్ సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 212 సెకండ్ ఇన్ కమాండ్ ఆఫీసర్ దినేష్ కుమార్ , డిప్యూటీ కమాండెంట్ అజయ్ ప్రతాప్ సింగ్ , డిప్యూటీ కమాండెంట్ గౌరవ్ శర్మ , ఎటపాక తహసిల్దార్ కారం సుబ్బారావు , ఇతర అధికారులు , సబార్డినేట్ అధికారులు , జవాన్లు పాల్గొన్నారు.





# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



– ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.కన్నపరాజు

**ఎటపాక, పెన్ పవర్, ఆగస్టు 12** :ఎటపాక సిఐ ఎం.కన్నపరాజు , ఎస్సై జి.అప్పలరాజు తన సిబ్బందితో కలిసి మంగళవారం ఎటపాకలో ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనాలను నడిపే ఆటో డ్రైవర్లు మద్యం తాగి , సెల్ ఫోన్ తో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. ప్రతి వాహనానికి రికార్డులు సక్రమంగా కలిగి ఉండాలని, ఇన్స్యూరెన్స్ విధిగా చేయించాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. మోటార్ వెహికల్ యాక్ట్ రూల్స్ ప్రకారం విధులు సక్రమంగా పాటించాలని , ఆటో డ్రైవర్స్ యూనిఫారం ధరించాలని తదితర అంశాలపై డ్రైవర్లకు సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం పెరిగిన జరిమానాలు విధించడం జరుగుతుందని సీఐ ఎం.కన్నపరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎస్.నరేష్ , ఎస్.రాజు , ఎస్కే సోనూ , ఆర్.శేఖర్ , సింభా , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.వి.వి.పి.స్కూల్ నిర్మాణం కు శంఖుస్థాపన .

**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 12** :మండపేట పట్టణంలో 20వ వార్డు లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.15.00 లక్షలతో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న శ్రీ సర్దార్ వేగుళ్ళ వీర్రాజు ప్రైమరీ స్కూల్ నిర్మాణం కు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండపేట పుర పాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి,మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు మచ్చా నాగు, మేడింటి సూర్యప్రకాష్, కొవ్వాడ అప్పన్నబాబు, శెట్టి రవి, గండి నాగేశ్వరరావు, కట్టుమేను రామకృష్ణ, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.

**ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు.**

**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 12** :రైతుల అభ్యున్నతి వ్యవసాయ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే చాంబర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసిఎస్) సభ్యులు, అధికారులతో ఎమ్మెల్యే వేగుళ్ళ సమావేశం నిర్వహించారు. తొలుత ఆయా సొసైటీలలో రైతులకు ఇచ్చిన రుణాలు, పెండింగ్ బకాయిలు, వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ రైతులకు కావలసిన రుణాలు, ఎరువులు సకాలంలో ఇచ్చే ఏర్పాటు చేయాలన్నారు. 21 సొసైటీ లలో ఎన్ని సొసైటీ లు ఎరువులు అందిస్తున్నాయని ప్రశ్నించగా 8 సొసైటీ లు తప్ప మిగిలిన అన్నీ సొసైటీ లు అందిస్తున్నాయని సొసైటీ సి.ఇ.ఓ లు సమాధానమిచ్చారు. ఆ ఎనిమిది సొసైటీలలో కూడా ఎరువులు ఇచ్చే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఏప్రియల్ 2019 కి దాన్యం కమీషన్ సొమ్ము ఎంత రావలసి వుందని జులై 2025 కి ఎంత రావలసి వుందని వాటి వివరాలు తనకు ఇవ్వాలన్నారు. కొన్ని వాణిజ్య బ్యాంక్ బ్రాంచ్ లలో అప్రైజర్ ఉన్నప్పటికీ బంగారు రుణం జారీ లో కొన్ని తప్పిదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల గోల్డ్ రుణాలు ఇవ్వవద్దన్నారు. రైతులు సొసైటీల ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి తద్వారా సొసైటీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలనీ కోరారు. వెలగతోడు పిఏసిఎస్ కు సంబంధించి బకాయిలు మొత్తం వసూలు చేసిన సిఇఒ వంక కృష్ణమూర్తి ని అభినందించి, సత్కరించారు. అనంతరం మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ కొత్తగా నియమితులైన పిఏసిఎస్ సభ్యుల అందరూ తమ సొసైటీ పై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు బకాయిలు వసూలు చేయించటమే కాకుండా, రైతులకు అందుబాటులో ఉంటూ సొసైటీలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమం లో డి.సి.ఓ రాధాకృష్ణ, రామదాసు కోపరేటివ్ ట్రైనింగ్ సెంటర్ లెక్చలర్ ఎ.వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ రిజిస్ట్రరర్లు, ఆయా మండలాల అగ్రికల్చర్ ఎ.ఒ లు, ఆయా సొసైటీ ల సి.ఇ.ఓ లు, త్రిమెన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మండపేట లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం.



**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 12** :కమ్యూనిటీ పారామెడిక్స్ హెల్త్ కేర్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోన సత్యనారాయణ ఆద్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహించారు.మండపేట రాజీవ్ గృహకల్ప కాలనీలో నులిపురుగుల దినోత్సవం సందర్భంగా డివార్మిన్ మాత్రలు పంపిణీ చేశారు. చెన్న పెద్దాలేకుండా ప్రతి కోన మాట్లాడుతూ నులిపురుగులనేవి పేగుల్లో నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులు అన్నారు. వీటి ద్వారా శరీరంలో రక్తహీనత పోషకాహార లోపం ఆకలి లేకపోవడం బలహీనత కడుపులో నొప్పి వికారం విరోచనాలు బరువు తగ్గడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిఎంపి అర్బన్ ప్రదాన కార్యదర్శి ఇరవాడ రవికుమార్, మండిపూడి చంద్రశేఖర్, పిల్లా సతీష్,గాలింకి నాగేశ్వరరావు,చెల్లూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఇండియన్ ఆయిల్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్‌షిప్ - 2025



**ఫైనల్లో జారండ్ జట్టు విజేత**

**కాకినాడ, ఆగస్టు 12 పెన్ పవర్:**కాకినాడ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆస్ట్రో టర్ఫ్ హాకీ మైదానంలో ఈ నెల 1వ తేదీ నుంచి ప్రారంభమైన ఇండియన్ ఆయిల్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్‌షిప్ – 2025 మంగళవారం ఘనంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 30 జట్లు పోటీపడిన ఈ టోర్నీలో ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో జార?ండ్ జట్టు 2–1 తేడాతో హర్యానాను ఓడించి విజేతగా నిలిచింది.
ఫైనల్ పోరును జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ జి. బిందు మాధవ్, జోనల్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ అధికారి బ్రిగేడియర్ రాకేష్ శర్మ అవాస్తి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మనీషా, పిఠాపురం జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సీజీఎం జుబ్బిన్ గార్గ్, కేఎస్పీఎల్ సీఈవో మురళీధర్, కోరమండల్ కాకినాడ యూనిట్ హెడ్ కె. జగన్నాథం, ఏఎం గ్రీన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏఎస్. నాయుడు, అరబిందో జీఎం సీఎస్ఆర్ డి. సుధాకర్, హాకీ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఎం. నిరంజన్ రెడ్డి, అధ్యక్షులు బి. చాణిక్యరాజు తదితరులు ప్రత్యక్షంగా వీక్షించారు.తరువాత జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో విజేత జార?ండ్, రెండవ స్థానంలో హర్యానా, మూడవ స్థానంలో ఉత్తరప్రదేశ్ జట్లకు ట్రోఫీలు, మెడల్స్‌ను అందజేశారు. ప్రత్యేకంగా జార?ండ్ జట్టు సభ్యులకు జిల్లా ప్రత్యేకతను ప్రతిబింబించే పెద్దాపురం సిల్క్ శారీలను కలెక్టర్ షణ్మోహన్ బహుమతిగా అందించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టోర్నీ విజయవంతంగా నిర్వహణలో సహకరించిన స్పాన్సర్లు, అధికారులు, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఏడాది ఇటువంటి జాతీయ స్థాయి పోటీలను కాకినాడలో నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ విజేతలైన జార?ండ్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ బిందు మాధవ్ క్రీడల్లో గెలుపోటములు సహజమని, పోరాటస్ఫూర్తి ముఖ్యమని చెప్పారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా క్రీడాకారులు మరింత అభ్యాసం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు.రెండు వారాల పాటు ఉత్సాహభరితంగా సాగిన ఈ హాకీ పండుగ, క్రీడాస్ఫూర్తి, నైపుణ్యం, ఉత్కంఠతో ప్రేక్షకులను అలరించి విజయవంతంగా ముగిసింది.






# గోనేడలో బిజెపి నాయకులు పర్యటన.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 12:** కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో మండలం ఎంపీటీసీల సమైక్య అధ్యక్షులు,బిజెపి నాయకులు అల్లు శివరామకృష్ణ, పలువురు బిజెపి నాయకులు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను సచివాలయాలను,మండల ప్రజా పరిషత్ పాఠశాలను,విలేజ్ క్లినిక్ సెంటర్ కు వెళ్లి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లకు పలు సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తామరాడ ఎంపీటీసీ మెంబర్ గోకేడ రాజబాబు, బిజెపి ఉపాధ్యక్షులు కోనేటి శ్రీనివాసరావు, బిజెపి కార్యదర్శి భీమనాథలు వీరబాబు ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెర్నీ పాడు సర్పంచ్ గారపాటి అశోక్ పుట్టినరోజు వేడుకలు..

**మండపేట. పెన్ పవర్. ఆగస్టు 12** :మండపేట మండలం మెర్నీ పాడు సర్పంచ్ గారపాటి అశోక్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెర్నిపాడు లో అశోక్ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు అభిమానులు నిర్వహించారు. ధవళేశ్వరం పలుకు ( మూగ, వినికిడి లోపం) పాఠశాల లో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. అక్కడ విద్యార్థులు మధ్య పుట్టిన రోజు కేక్ కట్ చేసారు. గారపాటి అశోక్ కుమార్ 41వ పుట్టినరోజు సందర్భంగా
పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైసిపి నాయకులు పిల్లా వీరబాబు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి తోటను కలిసిన నాయకులు




**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 12:** జగ్గంపేట వైసిపి కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి, జగ్గంపేట వైసిపి ఇన్చార్జి తోట నరసింహం, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోటశ్రీ రాంజీను వైసీపీ నాయకులు కలిశారు. జగ్గంపేట, గోకవరం మండలం అనుబంధ సంఘాల అధ్యక్షులను నియమించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తోట నరసింహంకు పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, సుంకర శ్రీవల్లి వీరబాబు, తుల్లా రాము, కరుటూరు వీర్రాజు, కాపవరపు ప్రసాద్, వరుపుల సూరిబాబు, భూమ్మాడి గణపతి, తోలేటి రాంప్రసాద్, సప్ప రఘు, కాపవరపు రమణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.



**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 12.** ఈ నెల 16,17 తేదీల్లో రంపచోడవరంలో జరగనున్న సిపిఐ రెండవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కూనవరం డివిజన్ సమితి కరపత్రాలను పంచింది. ఈనెల 8,9 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన మహాసభలు వాయిదా పడిన విషయం తెలిసిందే కాగా అవే మహాసభలను 16 17 తేదీల్లో జరపాలని రాష్ట్రపార్టీ నిర్ణయించింది. ఈ మేరకు నాలుగు మండలాల డివిజన్ పార్టీ విస్తృతంగా కరపత్రాలను పరిచింది. ఏజెన్సీలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టుపెట్టే కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు,జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించేలా ఉద్యమించేందుకు,ఏజెన్సీ ప్రజల సమస్యలను పోరాటాల ద్వారా పరిష్కరించుకునేందుకు ఉద్యమ రూపకల్పన చేసేందుకు ప్రతి ఒక్కరు మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా మహాసభల నిర్వహణ కోసం హార్దిక ఆర్థిక సహాయాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ గుజ్జ మోహన్ రావు, మండల కన్వీనర్ లంబు శ్రీనివాసరావు, జుత్తుక సూర్యచంద్రరావు, సూరం వెంకటేశ్వర్లు, బుడిపిటి వెంకటేశ్వర్లు, పునుగుపాటి శేఖర్, పూనెం కోటి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలి..

- బిజెపి అధ్యక్షుడు నలజాల. శ్యామ్ ఆధ్వర్యంలో ర్యాలీ





**ఎటపాక ,పెన్ పవర్, ఆగస్టు 12 :** ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక,తోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో మంగళవారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నలజాల శ్యామ్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని విద్యార్థులతో మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆజాద్ కా అమృత్ మహోత్సవ్" లో భాగంగా హార్ ఘర్ తిరంగా అనే కార్యక్రమం గత మూడు ఏళ్ళుగా నిర్విరామంగా జరుపుకుంటున్నామని, అలాంటి మహోన్నతమైన కార్యక్రమాన్ని మన పాఠశాలలలో నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు,అదేవిధంగా దేశభక్తిని చాటాలనే ఉద్దేశంతో హార్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని చేపట్టామని. దీని ద్వారా ప్రతి పౌరుడిలో దేశం పట్ల ప్రేమ, గౌరవం, దేశభక్తి భావనలను పెంపొందించాలన్నారు. జాతీయ జెండాతో మనకున్న సంబంధాన్ని కేవలం అధికారిక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం చేయకుండా, దానిని వ్యక్తిగతమైన , హృదయ పూర్వకమైన అనుబంధంగా మార్చుకోవాలన్నారు. ఇందులో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి చురుకుగా పాల్గొనేలా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో రంపచోడవరం మార్కెట్ కమిటీ మెంబర్ గంధం జయమ్మ ,మండల ఉపాధ్యక్షురాలు షేక్ ఆశాబి, కొరస రామకృష్ణ, గుండి నాగిరెడ్డి, నెల్లిపాక తోటపల్లి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల ఫిర్యాదుతో రెవెన్యూ అధికారిపై చర్యలు తీసుకున్న కలెక్టర్ ప్రశాంతి

**గోపాలపురం,పెన్ పవర్, ఆగస్టు 12:** మాజీ సైనిక ఉద్యోగి నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసిన రెవెన్యూ ఉద్యోగి పై కఠిన చర్యలు తీసుకున్నట్లు తూర్పుగోదావరిజిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు.గోపాలపురం రెవిన్యూ కార్యాలయంలో ఎలక్షన్ డ్యూటీ గా పనిచేసి ప్రస్తుతం కొవ్వూరులో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఒక ఉద్యోగి గోపాలపురంలో పనిచేసేటప్పుడు భూమివిషయంలో అవకతవకలకు పాల్పడినట్లు తెలిసింది.మాజీ సైనికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర విచారణ చేసి నివేదిక అందజేశారు.రెవెన్యూ రికార్డుల్లో అనాధికార మార్పులు చేసి నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేసినట్లు స్పష్టమైందన్నారు.ఈ నేపథ్యంలో ప్రజా ప్రయోజనం దృష్ట్యా సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి తీరు వంటి వాటిని ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ క్రమంలో క్రమశిక్షణ చర్యలు విధానాన్ని కొనసాగిస్తూ దర్యాప్తులో పక్షపాతానికి తావు లేకుండా కఠిన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.సదరు అధికారికి సహాయ సహకారాలు అందించిన ఇద్దరు వీఆర్ఏ ల పై సైతం చర్యలు తీసుకోవాలని గోపాలపురం తహసీల్దార్ కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# సుందరకాండ సినిమా ట్రైలర్ రిలీజ్ చేసిన మంత్రి సుభాష్





పాల్గొన్న సినీ నటులు నారా రోహిత్, యువతీ యువకులు

**రామచంద్రపురం, పెన్ పవర్,ఆగస్టు 12:** ప్రముఖ చలనచిత్ర నటులు నారా రోహిత్ నటించిన సుందరకాండ మూవీ ట్రైలర్ ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం రిలీజ్ చేశారు. రామచంద్రపురంలోని బైపాస్ రోడ్లో ఉన్న విజయ్ ఫంక్షన్ హాల్లో జరిగిన కోనసీమ యూత్ సమ్మిట్ కార్యక్రమంలో ఆ సినిమా హీరో నారా రోహిత్, నిర్మాత సంతోష్, వేలాది మంది యువతి యువకుల సమక్షంలో మంత్రి సుభాష్ ట్రైలర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ట్రైలర్ చాలా బాగుందని, ఈనెల 27వ తేదీ వినాయక చవితి పండుగ రోజున ఈ చిత్రం విడుదల కానుంది అని, ఒక సందేశాత్మక చిత్రంగా, కుటుంబ సమేతంగా చూసి ఆనందించే సినిమాగా ఉండబోతుందని అన్నారు. యువత తమకి ఇష్టమైన రంగాల్లో ముందుకొచ్చి తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హీరో నారా రోహిత్ మాట్లాడుతూ తను నటించిన చిత్రాలలో ఈ చిత్రంకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తను నటించిన సినిమాలోని ఒక డైలాగ్ వేదికపై చెప్పడంతో యువతీ యువకులు పెద్ద ఎత్తున కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా పల్లవి, శ్రీకాంత్, సౌమ్య తదితర యువకులు యువతకి మీరు ఇచ్చే సందేశం, మీకు రోల్ మోడల్ ఎవరు అంటూ కొన్ని ప్రశ్నలు హీరో రోహిత్ ను అడిగారు.. దీనికి సమాధానం ఇస్తూ మనసుకు నచ్చింది చేయడంలోనే ఆనందమని, తన పెదనాన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన రోల్ మోడల్ అని నవ్వుతూ సమాధానం ఇచ్చారు. అభిరుచి ఉన్నవాళ్లు చిత్రరంగంలోకి రావచ్చని, వారికి తప్పకుండా ప్రోత్సాహం అందిస్తానన్నారు. మంత్రి సుభాష్ చేతుల మీదుగా సినిమా ట్రైలర్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల యశ్వంత్ రాయ్, సినీ నిర్మాత సంతోష్, వేలాదిగా యువతీ యువకులు పాల్గొన్నారు.

# యువత, మహిళలు రాజకీయాల్లోకి రావాలి





- దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది
- ఓటమి గెలుపునకు పునాది
- నిరాశ చెందొద్దు.. విజయం మీదే
- పరిశ్రమల రాకతో రాష్ట్రంలోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటా
- అంతర్జాతీయ యువజన దినోత్సవంలో సినీ హీరో నారా రోహిత్, మంత్రి సుభాష్

**రామచంద్రపురం, పెన్ పవర్,ఆగస్టు 12:** దేశ భవిష్యత్తును నిర్ణయించేది నేటి యువతేనని, మహిళలు, యువత స్వచ్ఛందంగా రాజకీయాల్లోకి రావాలని ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ లు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రామచంద్రపురంలోని విజయ్ ఫంక్షన్ హాల్లో 'కోనసీమ యూత్ సమ్మిట్' పేరుతో విద్యార్థుల్లో, యువతలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఏర్పాటుచేసిన కోనసీమ యూత్ సమ్మిట్ సదస్సులో హీరో నారా రోహిత్, మంత్రి సుభాష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత ముఖ్య అతిథి నటుడు నారా రోహిత్ మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా రాజకీయాల్లోకి వచ్చి దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలన్నారు. నచ్చిన రంగాన్ని ఎంచుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. నేటి తరం అన్ని రంగంలో పోటీపడుతూ ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు నారా రోహిత్, మంత్రి సుభాష్ లను పలు ప్రశ్నలు అడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఇరువురు ఉత్సాహంగా యువతీ యువకులతో సంభాషించడంతో వారి ఆనందానికి అవధులు లేవు. యువత సంక్షేమాన్ని కోరుతూ, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలుగు తీసేందుకు పెద్ద ఎత్తున అంతర్జాతీయ యువజన దినోత్సవంను ఘనంగా నిర్వహించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, మంత్రి సుభాష్ కు నారా రోహిత్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో యువతకు సరైన ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనతి కాలంలోనే 109 పరిశ్రమలు రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయన్నారు. సుమారు పది లక్షల కోట్లు పెట్టుబడులు రావడం ద్వారా ఎనిమిది లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున రాష్ట్రానికి పరిశ్రమలు రావడం ద్వారా చదువుకున్న వారు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోకుండా ఇక్కడే ఉద్యోగాలు పొందవచ్చునన్నారు. జీవితంలో యువత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాకారానికి కృషి చేయాలన్నారు. చాలామంది ప్రముఖుల జీవితాలు ఓటమి నుంచే మొదలయ్యాయని, వారిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ రాజకీయ జీవితాలు కూడా మొదట ఓటమితోనే ప్రారంభమయ్యాయని ఈ సందర్భంగా ఉదహరించి యువతలో స్ఫూర్తి నింపారు. పడి లేచిన కెరటంలా.. ఉవ్వెత్తున యువత ముందుకు సాగాలన్నారు. కూటమి ప్రభుత్వం నూతన పరిశ్రమల స్థాపనకు, నిరుద్యోగ నిర్మూలనకు విశేషంగా కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో భారీ పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు తరలిపోయని, తద్వారా ఆర్థికంగా నష్టపోయామన్నారు. ఆ పరిస్థితులను అధిగమించి సుపరిపాలన దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా సామాజిక సేవా దృక్పథంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 43 జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించామన్నారు. మహిళలకు ఉపాధి నిచ్చే పలు శిక్షణలు ఇచ్చి వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. నిరుద్యోగ నిర్మూలన నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారిలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, మోడ్రన్ డిగ్రీ కాలేజ్ చైర్మన్ జివి రావు, దొంగ శ్రీను, కూటమి పార్టీ నాయకులు, సుమారు 5 వేల మందికి పైగా యువతీ యువకులు పాల్గొన్నారు.

## మీ సేవలు అభినందనీయం



- సచివాలయ ఉద్యోగులకు చిరు సత్కారం
- సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి

**అల్లవరం, పెన్ పవర్,ఆగష్టు 12:** విధి నిర్వహణలో మీరు ప్రజలకు అందించిన సేవలే మీకు గుర్తింపు నిస్తాయి అని సచివాలయం ఉద్యోగులు అందించిన సేవలు మరువలేనివని బోడసకుర్రు గ్రామ పంచాయతీ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి సచివాలయం ఉద్యోగులు సేవలపై ప్రశంసలు కురిపించారు. బోడసకుర్రు గ్రామంలో వరదల సమయంలో ప్రజలకు సచివాలయం ఉద్యోగులు అందించిన సేవలు మరువలేనివని,మన సచివాలయం ఉద్యోగులు అందించిన సేవలు గుర్తింపుగా ఉత్తమ సేవ అవార్డులు మన జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంస పత్రాలు పొందటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన సచివాలయం ఉద్యోగులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పని చేసి మీరు కూడా మన కలెక్టర్ గారి చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డులు పొందాలన్నారు. అనంతరం ఇటీవలే బదిలీపై వెళ్ళిన సచివాలయం ఉద్యోగులను ఘనంగా పూల మాలలతో,దుస్సలువతో సన్మానించి షీల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూల తోనే ఆరోగ్యం



పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ భావన

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 12:** నులిపురుగుల ఇవ్వాళ్ళతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భావన అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పిడతమామిడి, గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల అన్ని పాఠశాలలో విద్యార్థులతో మాత్రలను వైద్య సిబ్బంది మింగించారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలురు ఉన్నత పాఠశాలలో మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ భావన పరిశీలించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలని, నిలుపురుగులు సోకిన విద్యార్థుల్లో రక్తహీనత, పోషక లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన ,కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు వంటి వివిధ రకాల ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు.. డి వార్మింగ్ మాత్రలు వేసుకోవడం ఒకటే మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు ,పిడి తిరుపతిరావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# రికార్డులు సక్రమంగా ఉండాలి







- రంపచోడవరం ఆర్టీవో రాజేష్
- గంగవరం ఎస్ఐ వెంకటేష్

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 12:**వాహనదారులు వాహనాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని రంపచోడవరం ఆర్టీవో రాజేష్, గంగవరం ఎస్ఐ వెంకటేష్ సూచించారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ లో భాగంగా మంగళవారం సాయంత్రం ఆర్టీవో రాజేష్ ఎస్సై వెంకటేష్ సంయుక్తంగా స్థానిక వై జంక్షన్లో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. రికార్డులు సక్రమంగా లేని వాహనదారులకు నూతన మోటార్ వెహికల్ చట్టం అనుసరించి జరిమానాలు విధించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టును కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి ,సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దన్నారు . మైనర్ బాలురులకు డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి ఇబ్బందులు పాలు కావద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా 21 మంది వాహనదారులకు హెల్మెట్ ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి సుమారు 37 వేల రూపాయలు ఈ చలానా ద్వారా జరిమానాలు విధించారు అలాగే ఒక వ్యక్తిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ





**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 12**: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట రావులమ్మ ఆలయం వద్ద నుంచి 150 ట్రాక్టర్లతో బయలుదేరిన ర్యాలీని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ టాక్టర్ నడుపుతూ ర్యాలీ పద్మనాభ నగర్, కోనేటి వీధి, మెయిన్ రోడ్డు మీదుగా గండేపల్లి మండలం మురారి వెళ్లి అక్కడ నుండి గండేపల్లి ఎన్టీఆర్ విగ్రహం వరకు నిర్వహించారు. చైతన్య రథం పై రైతు వేషధారణలో ఎమ్మెల్యే నెహ్రూ యాత్రలో పాల్గొన్నారు. యాత్రలో 150 ట్రాక్టర్లు పాల్గొన్నాయి. రైతు కూలీలను పలకరించారు. జయకృష్ణ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు విత్తనాల పంపిణీ నుంచి ఎరువులు, సాగునీరు తదితర విషయాల్లో రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపడుతోందన్నారు. అన్నదాత సుఖీభవతో రైతులకు మరింత మేలు జరిగిందని ఆగస్టు 15 నుండి స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, వీరంరెడ్డి కాశి బాబు, పిల్ల చంటిబాబు, మారిశెట్టి భద్రం, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లు అడబాల భాస్కరరావు, బస్వా వీరబాబు, ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్, బొల్లా%శీ%రెడ్డి రామకృష్ణ పాండురంగ రాంబాబు, అధిక సంఖ్యలో రైతులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 12:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. రాజపూడి ప్రభుత్వ ఆరోగ్య శాఖ సిబ్బంది మాట్లాడుతూ నులిపురుగుల సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. వీటిని నిర్మూలించేందుకు ఆల్ బెండజోల్ మాత్రలను వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. బాలరాజు, ఐ. క్యూ.ఏ.సి కో–ఆర్డినేటర్ సత్యనారాయణ, అకడెమిక్ కో–ఆర్డినేటర్ పి. విశ్వశ్వర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ విద్యార్థిని ప్రతిభ



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 12**: స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మెగా డీఎస్సీ కోచింగ్ తీసుకుని డీఎస్సీ ఫలితాలలో 92.04 మార్కులతో ప్రతిభ కనపరిచిన దేవిశెట్టి దివ్య ప్రభను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా దివ్య ప్రభ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులమైన తమకు గోకవరం మండలంలో నిర్వాసితులుగా ఉంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో జగ్గంపేట వచ్చినప్పుడు ఒక అమ్మాయి పెన్ను అందించి మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పెన్నుతో మెగా డీఎస్సి పై మొట్ట మొదటి సారి పెట్టాలని కోరడం జరిగిందని అందులో భాగంగా చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే మొదటి సంతకం గా మెగా డీఎస్సీ పై పెట్టడం జరిగిందని, ఇదే అవకాశంగా డీఎస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరికతో ఆశగా ఎదురుచూస్తున్న నాకు సోషల్ మీడియాలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా మెగా డీఎస్సీ కి కోచింగ్ అందిస్తున్నారని తెలిసి అందులో చేరడం జరిగిందని, ఉభయ రాష్ట్రాల్లోని కార్పొరేట్ పేకాలిటీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులను తీసుకొచ్చి అత్యుత్తమ కోచింగ్ అందించడమే కాకుండా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా,టీచర్ ఎలిజిబిలిటీ టెట్, డీఎస్సీ మెటీరియల్ తోపాటు ఉచిత భోజనం వసతి కల్పించడం , ఇబ్బందులు లేకుండా బస్సు షెల్టర్ నిర్మించడం, ప్రతిరోజు ప్రైవేట్ క్లాసులు చెప్పించి మళ్లీ ప్రైవేటు బస్సులలో మా గమ్యస్థానాలకు చేర్చడం మే కాకుండా జ్యోతులనెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణిమ్మ వచ్చి మా యోగక్షేమాలు, వసతులతో పాటు మాకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించారని అదేవిధంగా జ్యోతుల నవీన్ కుమార్ కూడా నిరంతరం మాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మాకు ఏమేమి కావాలో అవన్నీ సమకూర్చే వారిని ,ఈరోజు ఈ డీఎస్సీలో ఇన్ని మార్కులు సాధించానంటే అది ఒక జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందించిన కోచింగ్ వల్లే సాధ్యమైందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

# అన్నదాత సుఖీభవ ఆనందోత్సవాల ర్యాలీ ...





- రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం...
- వరినాట్లు వేసిన ఎమ్మెల్యే శిరీషదేవి...
- భారీ ట్రాక్టర్ ర్యాలీతో రైతుల సంఘీభావం..

**దేవీపట్నం/రంపచోడవరం,పెన్ పవర్,ఆగస్టు12:**రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం.శిరీషదేవి స్పష్టం చేశారు.మండలంలోని పోలవరం నుంచి రంపచోడవరం వరకు భారీగా నిర్వహించిన అన్నదాత సుఖీభవ ఆనందోత్సవాల ర్యాలీ సందర్భంగా ఆమె ప్రసంగించారు.ఈ సందర్భంగా తొలుత రంపచోడవరం కేంద్రంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం అనంతపురం గోగుమిల్లి గ్రామంలో రైతు పారా వెంకన్న భూమిలో పూజ చేసి స్వయంగా వరినాట్లు వేశారు.రైతులతో కలిసి భారీగా ట్రాక్టర్లతో,ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీకి తెలుగుయువత అధ్యక్షుడు ఎం.విజయ్ భాస్కర్ నేతృత్వం వహించారు.కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే శిరీషదేవి ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు చిందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు.గత ప్రభుత్వంతో పోలిస్తే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాలు అధిక మొత్తంలో అందిస్తున్నామని తెలిపారు.ఒక్కొక్క రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 అందజేస్తున్నామని, ఆ దిశగా మొదటి విడతగా రూ.7,000 నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు వెల్లడించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి కొనుగోలు చేసిన వెంటనే నగదు జమ చేసిన ఘనత చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదని తెలిపారు.వ్యవసాయానికి ఎరువులు,బీజాలు అందుబాటులో ఉంచినట్లు వివరించారు.రైతులు తమ ట్రాక్టర్లు, బైకులకు పసుపు జెండాలు కట్టి కూటమి ప్రభుత్వానికి సంఘీభావం తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూ రమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు,ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు,రైతు ప్రతినిధి కనిగిరి రాంబాబు,జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత, గంగవరం సొసైటీ అధ్యక్షులు పాము అర్జున్, విఆర్ పూరం జడ్పిటిసి రంగారెడ్డి, తెదేపా నాయకులు అడబాల బాపిరాజు,పండా బాబీ,బిసి విభాగం నేత సుభానీ,మాజీ ఎంపీపీ ప్రభ,మరిశెట్ల బుజ్జి,బీజేపీ నాయకులు బొమ్మిడి భారతి తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సమగ్ర ఐసీసీ క్యాంపెయిన్-2025 ర్యాలీ ప్రారంభం

**కాకినాడ, ఆగస్టు 12 (పెన్ పవర్)**

అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కాకినాడలో సమగ్ర ఐఈసీ క్యాంపెయిన్%–%2025 ర్యాలీ కార్యక్రమాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె. నరసింహ నాయక్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ %ఆ% టి.బి. అధికారి డా. ఐ. ప్రభాకర్ మరియు ఇతర విభాగాధిపతులు ప్రారంభించారు.రాబోయే రెండు నెలల పాటు కాకినాడ జిల్లాలో యువతపై దృష్టి సారించి హెచ్ఐవి/ఎయిడ్స్, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు (ఎస్ టి ఐలు), మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రచారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో జరుగుతోంది.క్యాంపెయిన్ ముఖ్య లక్ష్యాలు:హెచ్ఐవి నియంత్రణ %ఆ% నివారణపై అవగాహన పెంపు

హెచ్ఐవి/ఎయిడ్స్ (నివారణ %ఆ% నియంత్రణ) చట్టం%–%2017 గురించి సమాచారం

గర్భిణీ స్త్రీలలో హెచ్ఐవి/సిఫిలిస్ పరీక్షల ప్రోత్సాహం

హెచ్ఐవి/ఎస్టిఐ సేవలు, కండోమ్ వినియోగం, హెల్ప్లైన్ 1097 ప్రచారం

అన్ని స్థాయిలలో బహుళ విభాగాల సమన్వయం బలోపేతం

8 వారాల థీమ్స్:1. ప్రసార మార్గాలు %ఆ% నివారణ వ్యూహాలు2. అపోహలు %ఆ% నిజాలు

3. ప్రమాద అవగాహన %ఆ% సేవల ప్రమోషన్

4. జాతీయ టోల్ఫ్రీ ఎయిడ్స్ హెల్ప్లైన్ %– 1097

%5. కండోమ్ ప్రమోషన్ సురక్షిత లైంగిక ప్రవర్తన

6. ఎస్టిఐ నివారణ చికిత్స

7. పదార్థ వినియోగం మాదకద్రవ్య దుర్వినియోగం

8. కళంకం %ఆ% వివక్షత నివారణ

కాకినాడ జిల్లాలో ప్రణాళికా బద్ధమైన కార్యక్రమాలు:200 గ్రామస్థాయి సమావేశాలు20 సైకిల్ ర్యాలీలు

700 హౌస్హోల్డ్ కార్యకలాపాలు

20 జానపద ప్రదర్శనలు

మురికివాడల్లో 30 కార్యక్రమాలు

40 ఫ్లాష్ మాబ్స్

400 పాఠశాలల్లో, 86 కళాశాలల్లో యువతకు అవగాహన కార్యక్రమాలు

ఈ అవగాహన యాత్రలో జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ఎన్జిఓలు, ఆశలు, ఎఎన్ఎంలు, కమ్యూనిటీ నాయకులు, అలాగే డిస్ట్రిక్ట్ ఇంటెగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి/ఎయిడ్స్ విభాగం, సి.ఎన్.పీ. ప్లస్ (లేప్రా), ప్రేవెన్షన్ యూనిట్%–%బ్రెడ్, చేంజెస్%–%కాకినాడ, వైజ్ (సి.బి.ఒ.)%–%పెద్దాపురం, సాస్%–%జగ్గంపేట, యు.ఈ.టి.ఎస్., ఎల్.డబ్ల్యూఎస్. వంటి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె. నరసింహ నాయక్ మాట్లాడుతూ, సమగ్ర ఐఈసీ క్యాంపెయిన్ ద్వారా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచి, వ్యాధుల నివారణలో సమాజం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.




# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.



**–జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.**

**కిర్లంపూడి పెన్ పవర్,ఆగస్టు 12:**వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80 శాతం రాయితీతో రైతులకు డ్రోన్లు అందజేయడమే కాకుండా, రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కిర్లంపూడి మండలం వీరవరం, తామరాడ గ్రామాలకు చెందిన శ్రీ సత్య ఆగ్రో సి హెచ్ సి గ్రూప్, ముద్దు కృష్ణ డ్రోన్ సి హెచ్ సి రైతు గ్రూపులకు రెండు డ్రోన్ లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్రంలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి, సకాలంలో పురుగు మందులు, సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని, సేద్యం లాభసాటిగా మారుతుందన్నారు. అన్నదాతలను ప్రోత్సహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 875 యూనిట్లను కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.ఈ డ్రోన్లు రూ.8 లక్షల రూపాయల రాయితీతో : ఒక్కో యూనిట్ ధర రూ.9.80 లక్షలు.కాగా ఇందులో రైతుల వాటా రూ.1.80 లక్షలు. మిగిలిన రూ.8 లక్షలు ప్రభుత్వమే భరిస్తుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా కిర్లంపూడి మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి మాట్లాడుతూ కిర్లంపూడి మండలంలో ఇప్పటికే 3 డ్రోన్లు అందించామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, ఎంపీపీ తోట రవి, మండల టిడిపి అధ్యక్షులు, వీరంరెడ్డి కాశీబాబు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, అనుకుల శ్రీకాంత్, గుడాల రాంబాబు, మండల వ్యవసాయ విస్తరణాధికారి ఆకుల సురేష్, వి ఏ ఏ, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ

- సినీనటుడు నారా రోహిత్, మంత్రి వాసంశెట్టి సుభాష్
- భారీగా తరలివచ్చిన ఎన్టీఆర్ అభిమానులు







**రామచంద్రపురం,పెన్ పవర్, ఆగస్టు 12:** తెలుగు ప్రజల గుండె చప్పుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని మంగళవారం రామచంద్రపురం బైపాస్ రోడ్ సెంటర్‌లోని పసలపూడి వద్ద ఘనంగా ఆవిష్కరించారు. ఈ విగ్రహాన్ని ప్రముఖ సినీ నటుడు, యువ నాయకుడు నారా రోహిత్ మరియు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ విగ్రహాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం సుమారు రూ. 9 లక్షల వ్యయంతో ఏర్పాటు చేశారు.ఆవిష్కరణ అనంతరం మాట్లాడు తూ నారా రోహిత్, "తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ నలుదిశలా వ్యాప్తి చేసిన మహానుభావుడు ఎన్టీఆర్. ఆయన విగ్రహం ఆవిష్కరించడం నాకు అదృష్టం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోంది. సీఎం చంద్రబాబు నాయుడు ఆయన ఆశయాలను అమలు చేస్తూ మంచి పరిపాలన అందిస్తున్నారు" అన్నారు.మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన మహానేత ఎన్టీఆర్. పేదలకు పింఛన్, కిలో రెండు రూపాయల బియ్యం వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయాలు" అని కొనియాడారు.కార్యక్రమంలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, గంధం పల్లంరాజు, కూటమి నాయకులు, మహిళా నాయకులు, వివిధ మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నారా రోహిత్, మంత్రి సుభాష్, విగ్రహ శిల్పి వడయార్‌లను వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# వంగ రైతులని వెంటాడుతున్న తెగుళ్ల బెడద









**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 12 :**కూరగాయల్లో రారాజు వంకాయలు అని అందరూ చెబుతూనే ఉంటారు.అయితే ధర,తెగుళ్లలో కూడా వంగ ప్రథమ స్థానంలోనే ఉండడం గమనర్హం.జరిగిన ఏడాది వంకాయలకు బహిరంగ మార్కెట్లో కొద్ది రోజులు ధర పడిపోయిన మిగిలిన సంవత్సరం అంతా వంకాయల ధర కిలో 60 నుండి 100 రూపాయలకు పలకడం విశేషం.అయితే వంకాయల ధర ఆల్ టైం రికార్డ్ గా ఉన్నప్పటికీ ప్రస్తుతం దానికి ధర లేకుండా పోయింది.దానికి ప్రధాన కారణం వంగ తోటలకు చీడపీడలు ఆశించడం.ముఖ్యంగా మెట్ట వంకాయలుగా పిలువబడే తెల్ల వంగడం తెగుళ్ళని తట్టుకోలేకపోవడం కారణంగా పంటకు కాయలకు ఎన్నో రకాల వ్యాధులు సోకేవి.దీంతో పంట దిగుబడి బాగా ఉన్నప్పటికీ పుచ్చుల కారణంగా రైతులు కాయలు కోసి రోడ్ల పక్కన పారవేస్తూ ఉండేవారు.తెగుళ్లని తట్టుకునే గులాబీ రకం నీలం రంగు వంకాయల పరిస్థితి సైతం ప్రస్తుతం అలాగే ఉంది.పంట చేతికి వచ్చిన సమయంలో చెట్లకు కుళ్ళు తెగులు సోకి అవి చచ్చిపోవడం,కాసిన కాయలు పుచ్చుల కారణంగా పంట చేతికి రాకపోవడం వంటివి గత కొన్ని నెలలుగా రైతులను వేధిస్తూనే ఉన్నాయి.వంగ తోట్ల పరిస్థితిని గురించి తెలికిచెర్ల గ్రామానికి చెందిన కూరగాయలు సాగు చేసే రైతు కట్టుబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వంగ పంట సాగు చేస్తున్నామన్నారు.అయితే గత కొంతకాలం నుండి పంటకు ఎప్పుడు లేని విధంగా చీడపీడలు ఆశిస్తున్నాయని పంటకు వేలాది రూపాయలు ఖర్చు చేసి మందులను పిచికారి చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేసారు.అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మార్కెట్లో వంకాయలకు ధర ఉన్నప్పటికీ చెట్లకు కాయలు ఎక్కువగా ఉన్న అవి తెగుళ్ల కారణంగా అక్కరకు రాకుండా పోతున్నాయని కనీసం పెట్టుబడి సైతం రావడంలేదని వాపోయారు.ప్రభుత్వం వంగ సాగు రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం -భారీ ట్రాక్టర్ ర్యాలీ




**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 12:**రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చింతూరు తెలుగుదేశ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ ఆనందోత్సవాల సందర్భంగా రైతులతో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. కూటమి మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతీ రైతు మోహంలో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ఎక్కువ మొత్తంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందిస్తున్నాయని తెలిపారు. ప్రతీ రైతుకు సంవత్సరానికి రూ.20,000 అందజేసే క్రమంలో మొదటి విడతగా రూ.7,000లను పెట్టుబడికి ప్రోత్సహకంగా రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేశారని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు జరిగిన వెంటనే నగదు జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. రైతులు పండించిన ప్రతీ పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. కృతజ్ఞతగా రైతులు ట్రాక్టర్లకు జెండాలు కట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకులు చిన్నారెడ్డి, ఓబుల్ లేని రామారావు, మల్లెల వెంకటేశ్వరరావు, గెడ్డం సురేష్ కుమార్, చౌదరి రామారావు, ఆసిఫ్, నరసింహారావు, శ్రీరామ్ మూర్తి, సోడి రాములమ్మ, సుప్రజ, కట్ట శంకర్, పల్లాల రమణారెడ్డి, జనసేన మండల నాయకులు మడివి రాజు, నాగేశ్వరరావు, బేడే సతీష్, సమీర్, ప్రవీణ్ (కప్పు), దుర్గాప్రసాద్ (పిట్ట), బిజెపి మండల నాయకులు లక్ష్మయ్య రాజు, రమణారెడ్డి (చిట్టిబాబు), తమ్మినేడి రామారావు, గొంది లచ్చు, గుర్రం వీర్రాజు, బట్ట సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగ సన్నాహక సమావేశం

**కాజులూరు, ఆగస్టు 12 పెన్ పవర్:**భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు జాతీయ పతాక ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే హర్ గర్ తిరంగ సన్నాహక సమావేశం మంగళవారం జగన్నాధగిరి గ్రామంలో జరిగింది. జిల్లా ఉపాధ్యక్షురాలు, జగన్నాధగిరి ఎంపీసీసీ కోప్పన లక్ష్మి అధ్యక్షతన, అంగన్వాడీ ప్రాంగణంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి పౌరుడు దేశసేవకు అంకిత భావంతో ఉండాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కోప్పన లక్ష్మి, అంగన్వాడీ టీచర్ సునీత, గ్రామ తల్లులు పాల్గొన్నారు. హర్ గర్ తిరంగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహృదయంతో సహకరించాలని కోరారు.



## ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణకు తరలివెళ్లిన జనం



**కాజులూరు,పెన్ పవర్, ఆగస్టు 12:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని మంగళవారం రామచంద్రపురం బైపాస్ రోడ్ సెంటర్‌లోని పసలపూడి వద్ద నారా రోహిత్ ఘనంగా ఆవిష్కరించారు.విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కాజులూరు మండలం టీడీపీ సీనియర్ నాయకులు చుండ్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ అభిమానులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, నక్కా శ్రీను, మేడి శెట్టి పెద్ద,అత్తిలి వెంకటరమణ,అంగర శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు తరలివెళ్లారు.



## ప్లాట్లు రెగ్యులరరైజ్ చేయించుకోవాలి

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 12 :**అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అముడా) చైర్మన్ అల్లాడ స్వామినాయుడు అధ్యక్షతన ఎల్ఆర్ఎస్ పై పంచాయతీ సెక్రెటరీలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించబడినది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన "అముడా" చైర్మన్ స్వామి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఇచ్చిన అవకాశాన్ని అనధికార ప్లాట్ల యజమానులు లే-అవుట్ యజమానులు ఉపయోగించుకొని తమ ప్లాట్లు రెగ్యులరైజ్ చేయించుకొనేలా పంచాయతీ కార్యదర్శులు ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అంతేకాకుండా భవిష్యత్తులో అనధికార లే-అవుట్లు రాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమములో వైస్- చైర్ పర్సన్ టీ నిశాంతి మాట్లాడుతూ మన జిల్లాలో చాలా అనధికార లే-అవుట్లు ఉన్నాయని,దానికి పంచాయతీ సెక్రటరీలు విధులు సక్రమముగా చేయకపోవడమేనని అన్నారు. మన ప్రభుత్వము వారు 2020 లో ప్రవేశ పెట్టిన ఎల్ఆర్ఎస్ స్కీముని పొడిగించడము వలన మన జిల్లాలో వారికి కూడా అనధికార ప్లాట్లు రెగ్యులర్ చేసుకోడానికి అవకాశం వచ్చింది అన్నారు.ప్రతి ప్లాటు యజమానికి ఈ అవకాశం వినియోగించుకోనేలా చెయ్యడం పంచాయతీ సెక్రటరీల బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమము విధివిధానములను ప్లానింగ్ ఆఫీసర్ పంచాయతీ సెక్రటరీలకు వివరించారు.ఈ అవగాహనా కార్యక్రమములో జిల్లా పంచాయితీ అధికారి శాంత లక్ష్మి, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ ఉమామహేశ్వరరావు 180 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# నులిపురుగుల నివారణ కు ఆల్బెండ్ జోల్ మాత్రలు తప్పని సరి...



● వైద్యాధికారిణి డా: బి. ప్రజ్ఞ...

**కురుపాం, పెన్ పవర్, ఆగస్టు-12:**జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం లంకాజోడు ప్రభుత్వగిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాల లో విద్యార్థులకు మొండెంఖల్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యదికారి డాక్టర్ ప్రజ్ఞ నులిపురుగులు నివారణకు ఆల్బెండెజోల్ మాత్రలు వేయించారు.

డాక్టర్ ప్రజ్ఞ మాట్లాడు తూ

పిల్లల్లో నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషక లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, వికారం, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయి అన్నారు. అందుకే వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ఆల్బండజోల్ మాత్రలను తప్పక తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో లంకాజోడు ప్రభుత్వగిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాల %నవీ% అరుణశ్రీ, వార్డెన్ తోయక రేవతి,

హెల్త్ అసిస్టెంట్ జె. తిరుపతి,యం.కన్నారావు. ఏ ఎన్ యమ్ నిర్మల మరియు స్కూల్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాలొగొన్నారు

# ఆల్బండజోల్ మాత్రలను తప్పక తీసుకోవాలి..

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, ఆగష్టు 12 :** చేతులను సబ్బుతో శుభ్రపరచు కొని ఆహారాన్ని తీసుకోవడం వలన నులిపురుగుల నుంచి రక్షణ పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆహార పదార్థాలు తీసుకునే ముందు, తరువాత శు భ్రపరచుకోవడం అలవాటుగా మారాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమం స్థానిక డీవీఎం పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ వల్ల రక్తహీనత, పోషక లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, వికారం, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు ప్రబలుతాయన్నారు. అందుకే వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ఆల్బండజోల్ మాత్రలను తప్పక తీసుకోవాలని అన్నారు. డీ-వార్మింగ్ డే సందర్భంగా ఆల్బండజోల్ మాత్రలను కలెక్టర్ విద్యార్థులతో నమిలి మింగించారు. ఒక సం.రం నుండి 19 ఏళ్ల వరకు పిల్లలు, విద్యార్థులు వీటిని తప్పక తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని, ఈ రోజు వేయబడని వారికి ఈనెల 20న మాప్అప్ కార్యక్రమంలో మాత్రలు వేయాలని ఆదేశించారు. రక్తహీనతగా గుర్తించిన కిశోర బాలికలకు ప్రతీ రోజూ ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, ఆర్.బి.ఎస్.కె పిఓ డా. టి.జగన్మోహన రావు, డిఈఓ బి.రాజ్ కుమార్, స్టేట్ కన్సల్టెంట్ డా కె.కిరణ్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డా.రఘు,డా. వినోద్, డా.కౌశిక్, వైద్యాధికారి డా.లావణ్య, హెచ్ఎం శ్రీధర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల మందులు పంపిణీ.





**దుంబ్రిగుడ:- పెన్ పవర్, ఆగష్టు,11:**జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని దుంబ్రిగుడ, కిల్లోగుడ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామల్లో వైద్య అధికారులు పి రాంబాబు, నజీబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు నులిపురుగుల మాత్రాలను మంగళవారం పంపిణి చేశారు. గసభ పంచాయితీ మొర్రిగుడ గ్రామంలో స్థానిక సిపిఎం సర్పంచ్ పి సునీత చిన్నారులకు నులిపురుగుల మాత్రాలను వేయించారు. అరమ, గేదలబంద పంచాయతీల్లో వైద్య అధికారి పి రాంబాబు నులి పురుగుల మందులను వేయించారు. మండల వ్యాప్తంగా అన్ని సబ్ సెంటర్ గ్రామల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిల్లోగుడ పి హెచ్ సి పీహెచ్ఎన్ జానకి, ఎం పి హెచ్ ఈ ఓ సంజీవ్, హెల్త్ అసిస్టెంట్ లు ఎస్ ప్రభాకర్, మండి సంజీవ్, ఎం ఎల్ హెచ్ పి హెచ్ పి లత, ఏఎన్ఎం రత్న కుమారి ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గండే కాశీ పుట్టిన రోజు వేడుకలు.





**కిర్లంపూడి,పెన్ పవర్, ఆగష్టు 12 :**కిర్లంపూడి మండలం తెలుగు యువత అధ్యక్షుడు వేలంక గ్రామానికి చెందిన గండే కాశీ విశ్వనాథ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గండే కాశీవిశ్వనాథ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని జగపతినగరంలోని పెంటకోట నాగబాబు నివాసంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యల్లపు నానాజీ,వైస్ఎంపీపీ,బొడ్డేటి గణపతి,పాముల వీరబాబు,శరకణం సంతోష్,దాడిఅప్పలరాజు, శరకణం పెద్దకాపు,పొలిమేరు గోవిందు,మొల్లేటి వీరబాబు,బుద్ధ ప్రభాకర్,కాళ్ళ పోలారావు,పులిబంటి దుర్గ,దేవులపల్లి వీరబాబు,దాడి గోవిందుయల్లపు లోవ,చదరం సతీష్ దొడ్డి దుర్గా ప్రసాద్,ఏఎన్ఎల్ జగన్,మరోతు సాయి తదితరులు పాల్గొన్నారు.

# కె గంగవరంలో పలు పాఠశాలలను సందర్శించిన డిఎంఓ వెంకటేశ్వరరావు.

**కె గంగవరం పెన్ పవర్ ఆగస్టు 12:**కె గంగవరం మండలం కుందూరు గ్రామంలోని అంగన్వాడి సెంటర్, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం డిఎంఓ అధికారి ఎన్. వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందికి సూచనలు చేస్తూ, రెండు సంవత్సరాల పైబడిన నుండి 19 ఏళ్ల వయస్సు వరకు ఉన్న పిల్లలకు ఆల్బెండ్జోల్ టాబ్లెట్లు నులిపురుగుల నివారణ కోసం తప్పనిసరిగా, జాగ్రత్తగా మింగించాల్సిందిగా తెలిపారు.అదేవిధంగా, దంగేరు మరియు పేకేరు గ్రామాల్లోని అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను కూడా సందర్శించి కార్యక్రమాన్ని పరిశీలించారు.



# ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో (బాలికలు )నిర్వహించిన నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

● ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్

● ఏ.ఎస్.దీనెస్ కుమార్ ఐ.ఏ.ఎస్

**పాడేరు, పెన్ పవర్,ఆగస్టు 12:**ఈ రోజు అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండలం, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల (బాలికల) శ్రీకృష్ణాపురంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తో కలిసి విద్యార్థినీలకు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పిల్లలలో నులిపురుగులు పోషకాలను శోషించడంలో ఆటంకం కలిగిస్తాయి. దాంతో రక్తహీనత, పోషకాహార లోపం, మానసిక మరియు శారీరక అభివృద్ధి దెబ్బతింటుందని చెప్పారు. నులిపురుగుల ఉధృతి తక్షణ ప్రతికూల ప్రభావాలను చూపకపోయినా, దీర్ఘకాలికంగా మానవ ఆరోగ్యానికి హానికరమని, నిరంతర ఇన్ఫెక్షన్ పిల్లల అభ్యాసం, అభివృద్ధి, మానసిక ఆరోగ్యం, పోషకాహారం పై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ సమస్యను నివారించడానికి ప్రభుత్వం 2-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగులను తొలగించేందుకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ప్రారంభించిందని తెలిపారు.

నులిపురుగులు సోకిన పిల్లలు మరియు కిశోరులు రక్తహీనత, పోషక లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలకు గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. 2%-%19 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రీ-స్కూల్ మరియు పాఠశాల వయస్సు గల పిల్లలందరికీ (నమోదు చేసిన వారు, చేయని వారు అందరికీ) పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల వేదికగా నులిపురుగులను తొలగించడం ద్వారా వారి మొత్తం ఆరోగ్యం, పోషక స్థితి, విద్యకు ప్రాప్యత మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడమే ఈ దినోత్సవ లక్ష్యం అని తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు పర్యావరణ మరియు వ్యక్తిగత పరిశుభ్రత విలువపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుచున్నదని తెలిపారు.



అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు గారు మాట్లాడుతూ, 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 3,214 అంగన్వాడీ కేంద్రాలు, 3,124 ప్రభుత్వ పాఠశాలలు, 82 ప్రైవేటు పాఠశాలలు, 46 జూనియర్ కళాశాలలు మరియు 16 ఐటీఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ కళాశాలలు కలిపి 2%-%19 సంవత్సరాల వయస్సు గల మొత్తం 3,16,754 మంది అర్హులైన చిన్నారులు, విద్యార్థినీ విద్యార్థులు ఉండగా వీరిలో 3,02,816 మందికి ఈరోజు అల్బెండజోల్ మాత్రలను అందించడం జరిగిందని 95.6% శాతం పూర్తైందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 4,321 టీంలు ఏర్పాటు చేసి, 336 మంది పర్యవేక్షణ సిబ్బందిని నియమించామని అన్నారు. అనివార్య కారణాల వల్ల మాత్రలు తీసుకోని విద్యార్థినీ, విద్యార్థులకు మాప్-అప్ రౌండ్ ద్వారా 20.08.2025 న మాత్రలు పంపిణీ చేయడం జరుగునని తెలిపారు.

అల్బెండజోల్ మాత్రల వలన ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని, అయితే ఏవైనా సమస్యలు తలెత్తితే సమీప వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు, ఆర్.బి.ఎస్.కె జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా. ప్రతాప్, పి.హెచ్.సి. వైద్యాధికారి, ప్రోగ్రామ్ మేనేజర్ ఏగిరెడ్డి కిషోర్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 17, 18 తేదీల్లో భారీ వర్ష సూచన

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఆగస్టు 12 :** ఆగస్టు 17, 18 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ . శ్యామ్ ప్రసాద్ కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. వాతావరణ శాఖ సూచనల మేరకు కొన్ని ప్రాంతాల్లో 17, 18 తేదీల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. భారీ వర్షాలు కురిస్తే తదనుగుణంగా ప్రజలు అప్రమత్తంగా

# అవయవదానం రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న యువకుడు యింటి కృష్ణ మహేశ్వర్లు





**స్టాఫ్ రిపోర్టర్( మాదిరి చంటిబాబు) గూడెం కొత్తవీధి/చింతపల్లి, పెన్ పవర్,ఆగస్ట్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం పెంటపాడు గ్రామానికి చెందిన యింటి కృష్ణ మహేశ్వర్లు(చిన్న) రక్తదానం - అవయవ దానం చేయటంతో అనేక మందికి ఆదర్శంగా నిలిచారు.మంచి మనసు కలిగి తన మరణానంతరం కూడా తన అవయవాలు మరొకరి ద్వారా ఉపయోగపడాలి అనే సదుద్దేశంతో పెంటపాడు గ్రామానికి చెందిన ఇంటి కృష్ణ మహేశ్వరులు తన మరణానంతరం అవయవాలను దానం చేస్తున్నట్లు అంగీకార పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ దుమంతి సత్యనారాయణకు అందించారు.కృష్ణమహేశ్వర్లు ఆపదలో ఉన్నవారికి రక్తందానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. వ్యవసాయ కుటుం బానికి చెందిన ఈ యువకుడు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. రక్తదానం ఆవశ్యకత, ప్రాధాన్యత తెలి యడంతో ప్రతి మూడు నెలలకు ఒక సారి ఈయన స్వచ్ఛందంగానే రక్త దానం చేస్తున్నాడు.ఎక్కడ శిబిరాలు జరిగినా ఈయన హాజరవుతుంటాడు. ఎవరికైనా రక్తం అవసరమని సామా జిక మాధ్యమాల్లో తెలిస్తే చాలు అక్క డికే వెళ్లి రక్తం ఇస్తున్నాడు. తనది. ఏబీ పాజిటివ్ బ్లడ్ గ్రూపని, 18 సార్లు రక్తదానం చేసినట్లు కృష్ణమ హేశ్వర్లు తెలి పారు. ఎవరి వద్దా రూపాయి ఆశించకుండా సొంత ఖర్చుల తోనే దూరప్రాం తాల్లోని ఆసుపత్రులకు వెళ్లి రక్తదానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన అవయవదానంపై అవగాహన కల్పిస్తూ అవయవ దానం అనేది ఒక వ్యక్తి తన శరీరంలోని అవయవాలను మరొక వ్యక్తికి ఇవ్వడం, తద్వారా ఆ అవయవాలను అవసరమైన వారికి బదిలీ చేయడం ద్వారా వారి ప్రాణాలు కాపాడే ప్రక్రియ. ఇది అత్యంత మానవీయమైన, నిస్వార్థమైన సేవగా భావించబడుతుంది అన్నారు అవయవ దానంతో మరొకరి ప్రాణాన్ని రక్షించవచ్చు. ఉదాహరణకు, గుండె, కాలేయం, మూత్రపిండాలు వంటి అవయవాల దానం వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారికి జీవన ఆశ లభిస్తుంది.మనం మరణించిన తర్వాత కూడా మన అవయవాలను దానం చేసి, మరొకరి జీవితం రక్షించవచ్చు. ఇది మన జీవితం తర్వాత కూడా మన సేవ కొనసాగుతుందనే భావనను కలిగిస్తుంది.అవయవ దానం గురించి అవగాహన కలగడం వల్ల సమాజంలో మానవతా విలువలు పెరుగుతాయి. ఇది ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుంది.కొంతమంది తమ శరీరాన్ని వైద్య శాస్త్ర పరిశోధనల కోసం దానం చేస్తారు. ఇది వైద్య విద్యార్థులు శరీర నిర్మాణాన్ని బాగా తెలుసుకోవడానికి మరియు కొత్త చికిత్సలు అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతుంది అన్నారు.అవయవ దానం అనేది ఒక జీవితం నుండి మరో జీవితం వరకు ఆశను ప్రసారం చేసే అత్యున్నత దానం. “మరణం అనంతరం మరొకరికి జీవనదానం” ఇవ్వాలనే సంకల్పం ప్రతి ఒక్కరిలో ఉండాలి. ఇది మన జీవితాన్ని మరింత అర్థవంతంగా మార్చుతుంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com